# నేడు కేసీఆర్ రాక

- కల్లూరు, ఇల్లందులో బహిరంగ సభలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన బిఆర్ఎస్ నేతలు
- సత్తుపల్లి సత్తా చాటనున్న సండ్ర
- ఇప్పటికే ఐదు మండలాల్లో విస్తృత ప్రచారం
- ఇంటింటికీ బిఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ





**ఖమ్మం, అక్టోబర్ 31(మనం న్యూస్):** నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిఎం కేసీఆర్ పర్యటించనున్నారు. సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, ఇల్లందు పట్టణంలో జరిగే బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు సిఎం సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భారీ జన సమీకరణ ద్వారా సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి సత్తాను చాటనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం కేసీఆర్ కల్లూరు, ఇల్లందుకు రానున్నారు. సత్తుపల్లిలో ఇప్పటికే మూడు సార్లు సండ్ర వెంకటవీరయ్య గెలుపొందారు. నాలుగో సారీ గెలుపొందేందుకు నిత్యం ఆయన ప్రజల్లో తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కేసిఆర్ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభ ద్వారా పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. దీంతో పాటు సత్తుపల్లి నియోజకవర్గానికి కేసీఆర్ పలు హామీలు ఇచ్చే అవకాశముంది.




# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

బుధవారం। 01 । నవంబర్ । 2023 । పేజీలు : 14


# 15 ఏళ్లూ జనంలోనే ఉన్నా...

- ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా
- విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి
- పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ
- పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి
- సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

2లో






# 15 ఏళ్లూ జనంలోనే ఉన్నా...



**– ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా**
**– విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి**
**– పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ**
**– పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి**
**– సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య**

**ఖమ్మం, అక్టోబర్ 31(మనం బ్యూరో):** మూడు సార్లు గెలిచిన నేను ఈ 15 ఏళ్లలో నిత్యం ప్రజల్లోనే ఉన్నానని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించానని సత్తుపల్లి ఎంఎల్ఏ వెంకటవీరయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. పూర్తి వ్యవసాయాధారిత ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో పామాయిల్ రైతుల కోసం ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూసేకరణ చేసినట్లు తెలిపారు. నాలుగో సారీ తనను గెలిపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. బుధవారం సిఎం కేసీఆర్ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల కేంద్రంలో జరుగనున్న ప్రజాఆశీర్వాద సభలో పాల్గొనేందుకు రానున్న నేపథ్యంలో సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మనం దినపత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**మనం : సత్తుపల్లి లోని గత 15 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి ఏమిటి?**

**సండ్ర :** సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో, పెనుబల్లిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, 22 పల్లె దవాఖానాలు, నూతనంగా సబ్ సెంటర్ల నిర్మాణం చేపట్టాం. పీహెచ్సీల ఆధునీకరణ చేశాం. మన ఊరు మనబడి ద్వారా సుమారు 50 పాఠశాలలో ఆధునీకరణ పనులు చేశాం. సత్తుపల్లిలో నూతన స్టేడియం నిర్మాణం, అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం, రెండు కోట్ల రూపాయలతో షాది ఖానా, క్రిస్టియన్ భవన్ , చాకలి ఐలమ్మ భవనం, ఇతర వర్గాల భవనాలైనటువంటి గౌడ భవనం, పద్మశాలీల భవనం, యాదవ భవనం, సత్తుపల్లిలో టూరిజం స్పాట్ గా అర్బన్ పార్క్ నిర్మాణం చేశాం. కల్లూరులో మినీ స్టేడియం, తల్లాడ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రహదారుల అభివృద్ధి నియోజకవర్గం పరిధిలోని 1000 కోట్ల రూపాయలతో అనేక రకాల అభివృద్ధి పనులు చేసాము. సత్తుపల్లి నియోజకవర్గంలో 80శాతం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాం. నియోజకవర్గంలో ఉన్న పోడు రైతులకు ఏ విధమైన న్యాయం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ఉన్న పోడు రైతులకు దాదాపు అందరికీ పోడు భూములకు పట్టాలిచ్చాము. రైతుబంధు కూడా తీసుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారుల తో ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులందరినీ సమన్వయ పరిచి వారి మీద పెట్టిన అక్రమ కేసులను తీసి వేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**మనం : విద్యా రంగం అభివృద్ధికి ప్రధానంగా ఏయే చర్యలు తీసుకున్నారు?**

**సండ్ర :** విద్యారంగపరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై దృష్టి పెట్టడం జరిగింది. మన ఊరు మన బడి కింద పాఠశాలను అభివృద్ధి చేశాము. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహకారంతో వారి అమ్మగారి పేరుతో కందుకూరులో జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. నిరుద్యోగ యువత కోసం లైబ్రరీ నిర్మాణం చేస్తున్నాము. కల్లూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగింది.

**మనం : కరువు మండలమైన వేంసూరులో మీరు చేసిన అభివృద్ధి?**

**సండ్ర :** ఎన్టీఆర్ బేతుపల్లి కాలువను రీ మోడివేషన్ చేయించి 56 చెరువులను నింపే విధంగా ఏర్పాటు చేశాము. భూగర్భ జలాలు పెంచి పూర్తిస్థాయిలో వ్యవసాయ ఆధారిత పంటల ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరిగింది.

**మనం : వ్యవసాయ ప్రాంతమైన సత్తుపల్లిలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏమైనా నెలకొల్పారా?**

**సండ్ర :** వేంసూరు మండలం, కల్లూరు గూడెం గ్రామ పరిధిలో పామాయిల్ రైతులకు అనుకూలంగా పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్థల సేకరణ చేశాం.

**మనం : సాగర్ జలాలపై ఆధారపడకుండా సాగునీటి వనరుల కల్పనకు శాశ్వత పరిష్కారం ఏమైనా చేశా?**

**సండ్ర :** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసి కాలువల ద్వారా వ్యవసాయానికి నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాము. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సాగర్ నీటిపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. నియోజకవర్గంలో చెరువులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని సీతారామ నీటితో నింపితే రెండు పంటలు పండుతాయి. ప్రాజెక్టు పనులు చివరి దశలో ఉన్నాయి.

**మనం : కల్లూరు, తల్లాడ మండల కేంద్రాలను మున్సిపాలిటీలుగా చేసే ఆలోచన ఉందా..?**

**సండ్ర :** కల్లూరు పంచాయతీని మున్సిపాలిటీగా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తల్లాడ ప్రజలు మునిసిపాలిటీ కావాలని కోరుకోవడం లేదు. రెండు చోట్ల కూడా ప్రజాభిప్రాయం మేరకు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**మనం : సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం?**

**సండ్ర :** పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించండి అందుబాటులో ఉండే ఎమ్మెల్యేని గెలిపించండి. తద్వారా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరుతున్నాను. ఈ 15 ఏళ్లూనూ జనంలోనే ఉన్నాను. ఎవ్వరిపైనే అక్రమ కేసులు బనాయించలేదు. ప్రశాంత వాతావరణం నెలకొల్పాను. అందుకే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరుతున్నాను.

# సుప్రీంకోర్టులో వనమాకు మరోసారి ఊరట

**– రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా కొత్తగూడెం నియోజకవర్గం**
**– ఇక్కడ పోటీ చేసేదంతా హేమాహేమీలే**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి):** సుప్రీంకోర్టులో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు మరోసారి ఊరట లభించింది. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, ఎన్నికల అఫిడవిట్లో ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తప్పుడు సమాచారాన్ని ఇచ్చారని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చల్లదంటూ, తీర్పు వెలువడిన నాటి నుండి జలగం వెంకట్రావు ను ఎమ్మెల్యేగా పరిగణించాలని తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్న సందర్భంగా, వెంకటరావు ఎమ్మెల్యేగా గుర్తింపు పొందలేదు. ఈలోగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సుప్రీంకోర్టు వనమా అనర్హత కేసును మరోసారి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు 31వ తేదీన తీర్పు వెలువరిస్తుందని, తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందని? రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఇదిలా ఉండగా తీర్పు విషయాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత సీఎం కేసీఆర్ కొత్తగూడెం బీఫాంను సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకే కట్టబెట్టారు. బీఫాం అందుకున్న వనమా వెంకటేశ్వరరావు ప్రచారంలో దూసుకొని పోతున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో బీఎస్పీ అభ్యర్థి ఎర్ర కామేష్, ఆజాద్ అధికార సేన పార్టీ నుండి జర్నలిస్టు ఇమంది ఉదయ్ కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులు మినహా ప్రధాన ప్రత్యర్థి పార్టీల నుండి ఇంకా అభ్యర్థులను నిర్ణయించకపోవడంతో వనమా ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఓవైపు టికెట్ దక్కించుకొని ప్రచారం నిర్వహిస్తున్న వనమా వెంకటేశ్వరరావు అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం తీర్పు వస్తుందని, తీర్పు వనమాకు అనుకూలంగా ఉంటుందా? లేదా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు అనుకూలంగా ఉంటుందా? అని టెన్షన్తో ఎదురుచూసిన వనమా వర్గీయులు ఊరట చెందారు. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు వనమాకు వ్యతిరేకంగా వచ్చినట్లయితే కొత్తగూడెం నియోజకవర్గం లో చిత్రమైన పరిస్థితి నెలకొని ఉండేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, పొత్తులలో భాగంగా కొత్తగూడెం నుండి పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. కానీ ఇప్పటివరకు కాంగ్రెస్ వామపక్షాల పొత్తులు ఓ కొలిక్కి రాలేదు. నిన్న మొన్నటి వరకు మాజీ ఎంపీ అంగ బలం అర్థబలం ఉన్న నేత, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం నుండే పోటీ చేస్తారని పలు ఊహాగానాలు రాజ్యమేలాయి. కానీ అనూహ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించడంతో ఆ ఊహాగానాలకు తెరపడింది.

మరోవైపు బలమైన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి రాజకీయ దురంధరుడు జలగం వెంగళరావు కుమారుడు గత ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్తగూడెం నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా హైకోర్టులో గెలిచినప్పటికీ అనూహ్యమైన పరిణామాలవల్ల బిఆర్ఎస్ అధినేత కటాక్షానికి నోచుకోలేదు. దీంతో జలగం వెంకట్రావు ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారని, లేదా కాంగ్రెస్ పార్టీలో చేరి కొత్తగూడెం అభ్యర్థిగా వస్తారని గత రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో ఇప్పటి ముబ్బడిగా కథనాలు వస్తున్నాయి. మరో చిత్రమే మిటంటే ఏకంగా ఆయన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారని పలు మీడియా సంస్థలు ప్రశ్నార్థకంగా వార్తలు విలువరించాయి. ఇలా కొత్తగూడెం నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా చర్చల్లో నిలుస్తోంది. ప్రతిరోజు పలు ఊహాగానాల నడుమ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అసలు ప్రధాన పార్టీ అభ్యర్థులుగా ఎవరు ఎవరు నిలుస్తారని ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు.



# ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిలో కాంగ్రెస్ నాయకుల హస్తం

## ఎమ్మెల్సీ తాతా మధు, తెల్లం వెంకటరావు

**భద్రాచలం, అక్టోబర్ 31( మనం న్యూస్ )**రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నడు జరగనటువంటి దారుణమైన సంఘటన పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం జరగడం చాలా దారుణం. ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే తాత మధు, అభ్యర్థి వెంకట్రావు ఖండించారు.స్వతహాగా ప్రభాకర్ రెడ్డి చాలా సౌమ్యుడు ,గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి హత్యాయత్నాలు దాడులు జరిగేవి కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇటువంటి దాడి జరగడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఇటువంటి దాడిని ఖండించకపోగా కాంగ్రెస్ పార్టీ మసి పూసి మారేడు కాయ చేయాలని చూస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు అయినటువంటి రేవంత్ రెడ్డి బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా తమ సహచర పార్లమెంటు సభ్యుడైనటువంటి ప్రభాకర్ రెడ్డి మీద దాడి జరిగితే ఖండించకపోవడం చాలా దారుణం. స్వతహాగా కాంగ్రెస్ పార్టీ చరిత్రనే రక్త చరిత్ర గతంలో ఎన్నో మార్లు ప్రత్యర్థులపై దాడులు చేసినారు. ఉమ్మడి రాష్ట్రంలో మత సామరస్యంగా ఉన్నటువంటి హైదరాబాద్ నగరంలో కూడా గతంలో ఎన్నో మార్లు పదవుల కోసం అల్లర్లు సృష్టించి సుమారు 400 మంది ప్రాణాలు బలిగొన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ పాలనలో రాయలసీమలో కూడా ఫ్యాక్షన్ గొడవలు జరుగుతుండేవి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ప్రశాంతంగా ఉన్నటువంటి రాష్ట్రంలో మళ్లీ గొడవలు సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుంది. కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నాన్ని ఖండించాలని , ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తిని, వారి వెనుకున్న పెద్దలను కూడా చట్టపరంగా శిక్షించాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు, కృష్ణమూర్తి ,రమాకాంత్, రజినీకాంత్ ,నవాబ్ పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ని ఆవిష్కరించిన టిఎంఆర్పిఎస్ అధ్యక్షుడు జానీ



కల్లూరు టౌన్ అక్టోబర్ 31(మనం న్యూస్):సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల పరిధిలో టి ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు వేల్పుల జానీ మంగళ వారం పెద్ద కోరుకొండి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవంబర్ ఐదో తారీకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి చెందిన కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జానీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్టీలు 23 సీట్లు కేటాయించాలని డప్పు చెప్పు వృత్తిదారులకు తక్షణమే నాలుగు వేల రూపాయలు పెన్షన్ ప్రకటించాలని పది సంవత్సరాలు కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హక్కుల కోసమై నవంబర్ 5న హైదరాబాదులో ఇందిరా పార్క్ లో మాదిగల యుద్ధభేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో వేల్పుల నవీన్, వెంకటేశ్వర్లు ,తోటపల్లి పుల్లయ్య, తడికమల్ల వెంకట్ ,నాగయ్య ,కమలాకర్, సుధీర్, సుధాకర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నరసింహులగూడెం గ్రామంలో కందాళ దీపిక ప్రచారం

కూసుమంచి , అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) : కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలో, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక ఎన్నికల ప్రచారం చేస్తూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాన్న కందాల ఉపేందర్ రెడ్డి గెలిచినప్పటి నుంచి నేటి వరకు పాలేరు ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాడు.. అర్ధరాత్రి ఫోన్ చేసిన మాట్లాడి సమస్యలు పరిష్కరించాడు అని గుర్తు చేశారు,నరసింహుల గూడెం గ్రామానికి 40 లక్షల విలువైన సిసి రోడ్లు వేయించాడు.. మరొక్క 80 లక్షలు శాంక్షన్ అయి ఉన్నాయి ప్రతి రోడ్డు వేయించే బాధ్యత నాన్నది అని ఆమె పునరుద్ఘాటించారు, ఈ గ్రామంలో రెండు ఆలయాలకు ఆర్థిక సహాయం అందించారు అని ప్రజలందరూ ఇది గుర్తుపెట్టుకోవాలని తెలిపారు,72 మంది మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు ఇవాళ ఆ కుటుంబాలు అన్ని చాలా సంతోషకరంగా ఉన్నాయని తెలిపారు, 53 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు నిత్యం ప్రజలను కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటేనే ఉన్నారని తెలిపారు, కోచింగ్ సెంటర్ పెట్టి విద్యార్థులకు సహాయం చేశాడు.. స్కూల్ పిల్లలకు ప్లేట్ గ్లాస్ పంపిణీ చేశారు ఈ విధంగా పేదలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు,మీ ఒక్క ఓటు తో పదిమందికి సహాయం చేసినట్టు , కందాల కి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తోటి గెలిపించి మరలా ప్రజాసేవ చేసేందుకు అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు,నాన్న గత ఐదేళ్లుగా కుటుంబంతో కన్నా ఎక్కువగా పాలేరు ప్రజలతో ఉన్నాడు అని తెలిపారు, నాన్న కారు గుర్తుకు ఓటేసి నరసింహులగూడెంలో అత్యధిక మెజారిటీ ఇవ్వాలి అని పిలుపునిచ్చారు.



## పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఇందిరాగాంధీ



కారేపల్లి, అక్టోబర్31 (మనంన్యూస్): భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు చేపట్టిన ఇందిరాగాంధీ పాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. ఎన్ని పాలక ప్రభుత్వాలు మారిన నేటికీ ఇందిరాగాంధీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలే అవుతున్నాయన్నారు. గిరిజనులు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో అభివృద్ధి చెందుతున్నారు అంటే వారికి ఇందిరాగాంధీ అందజేసిన రిజర్వేషన్ల ఫలితాలతోనే సాధ్యమవుతుందనా న్నరు. బ్యాంకుల జాతీయం, రాజాభరణాల రద్దు లాంటి అనేక సాహోపేతమైన నిర్ణయాలతో పరిపాలన విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఇ ం ది ర ా గ ా ం ధీ నిలిచిపోతారన్నారు. గిరిజనుల కోసం రమణి బాయి చేసిన కృషిని వివరించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు దేశాన్ని తిరగమనంలోకి నడిపించారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరికీ ఇందిరమ్మ సంక్షేమ పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్, టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సురేందర్ మనియార్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్, సంగు నాగయ్య, అజ్మీర నరేష్, షేక్ మజీద్, సంగు పాష, గడ్డం వెంకటేశ్వర్లు, మద్దేబోయిన మల్లేష్, నవీన్, పుష్ప, గురువయ్య, హంకి తదితులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ సాయి పృథ్వి రాజు



మధిర ,అక్టోబర్ 31 (మనం న్యూస్):మధిర మండల పరిధి లో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డా. బి సాయి పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున పారా మెడికల్ సిబ్బంది పట్నంలో గ్రామాల్లో మంగళవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం భాగంగా ఇంటింటికి తిరుగుతూ దోమలు పుట్టకుండా దోమలు కుట్ట కుండా ప్రజలకు తెలియజేస్తూ వారిని పరిసరాల పారిశు ధ్య%శీ% పైచైతన్యపరుస్తున్నారు.సీజనల్ మరియు వైరల్ ఫీవర్స్ రాకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి అని సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో డా. హేమలత ,పి హెచ్ ఎన్ పద్మావతి ,హెచ్ ఇ ఒ ససప, గోవింద్, హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్ ఎస్ లంకా కొండ య్య, హెచ్ వి కొ సెల్యా ఎమ్ ఎల్ హెచ్ పి లు భార్గవి చౌదరి, ఐశ్వర్య ,అఖిలా, ఎ ఎన్ ఎమ్ లు విజయకుమారి ,భారతి వై లక్ష్మి లీలా ఆశ లు తదితరు పాల్గొన్నారు.

## కొక్కిరేణి సీతారాములు నాయకత్వంలో బిఆర్ఎస్ లో చేరికలు



కూసుమంచి, అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) : కూసుమంచి మండల కేంద్రంలో యాదవ కులానికి చెందిన 10 కుటుంబాలు , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాముల నాయకత్వంలో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు , ఎమ్మెల్యే కందాల బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా వారిని ఆహ్వానించినారు , పార్టీలో చేరిన వారిలో ఆడెపు శ్రీను , మక్కపల్లి రామకృష్ణ, బుర్ర శ్రీను ,ఆడెపు మల్లయ్య, తదితరులు ఉన్నారు , ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి ఆశి పాషా, రవీందర్ రెడ్డి , మక్కపల్లి రామకృష్ణ ,కట్ల నాగేశ్వరరావు, వీరవల్లి వెంకటేశ్వర్లు, కొక్కిరేణి సీతారాములు, మైనార్టీ నాయకులు అజీజ్, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ పై హర్షం



ఏన్కూరు, అక్టోబర్ 31(మనం న్యూస్): స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ పై టిడిపి నాయకులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఏన్కూరులోని ప్రధాన కూడలిలో బాణాసంచా కాల్చి, సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారని, 52 రోజులుగా బెయిల్ కూడా ఇవ్వకుండా వ్యవస్థలను మేనేజ్ చేశారని ఆరోపించారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య, మాజీ జడ్పిటిసి కోపెల శ్యామల, మండల నాయకులు తాళ్లూరి అప్పారావు, మేడ ధర్మారావు, జనార్దన్, వేముల రమేష్ బాబు, డాక్టర్ రామారావు, కాంతారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చలమయ్యకు మదన్ లాల్ నివాళులు



ఏన్కూరు, అక్టోబర్ 31(మనం న్యూస్): మండల పరిధిలోని బురదరాఘవాపురం గ్రామానికి చెందిన చెరుకుమల్ల చలమయ్యకు వైరా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ నివాళులర్పించారు. మంగళవారం చలమయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని మదన్ లాల్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, చలమయ్య మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు బాధావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ దేవరపల్లి బ్రదర్స్ విస్తృత ప్రచారం



**కల్లూరు అక్టోబర్31 (మనం న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని లింగాల గ్రామపంచాయతీకి చెందిన దేవరపల్లి బ్రదర్స్ నాగ ప్రసాద్, భాస్కర్ రావు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ, మట్టూరు శ్రీను, మద్దినేని సత్యనారాయణ, చెరుకూరి మోహన్ రావు పాల్గొని బిఆర్ఎస్ మేనిఫెస్టో లోని అంశాలను గడపగడపకు తిరిగి ప్రచారం చేస్తూ సండ్ర వెంకట వీరయ్యని గెలిపించాలని ప్రజలని కోరారు. నియోజకవర్గంలో వరసగా మూడుసార్లు గెలిచి ప్రజల మన్ననలను పొందిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య 15 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తున్నాడని నాలుగో సారి సండ్ర వెంకట వీరయ్యను గెలిపించి ఆయన రుణం తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైనదని సంక్షేమ పథకాలు పొందిన ప్రతి కుటుంబం ఆయనకు అండగా ఉండి విజయాన్ని కానుకగా ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అనునిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ప్రజానేతగా, నాయకుడులా కాకుండా నిరంతర కార్యకర్తల పనిచేస్తున్న మహా నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మంత్రి స్థాయిలో జరిగే అభివృద్ధిని సత్తుపల్లిలోని అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిపిన గొప్ప నేతని అన్నారు. అభివృద్ధిలో దేశానికి తలమానికంగా తెలంగాణ ఉందని,అది కెసిఆర్ తోనే సాధ్యమని,సత్తుపల్లి గురించి అణువణువు తెలిసిన సండ్ర ద్వారానే అభివృద్ధి సాధ్యమని,రాష్ట్రంలో కేసీఆర్ గెలువు, నియోజకవర్గం లో గెలుపు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సాంబయ్య, బోడేంపుడి నాగేశ్వరరావు, మానుకొండ వెంకటేశ్వరరావు, బీరవల్లి సుదర్శనం, చావ శ్రీను, మేకల రంగయ్య, బుర్రి సంజీవరావు, అల్లు సుదర్శనం, మేకల కాంతారావు, బాడిశ భాస్కరరావు, బుర్రి శ్రీను,బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు - మద్యం దుకాణాలతో

# యువత ఆరోగ్యాలు ఖరాబు

- దేశ భవిష్యత్తు అంతా యువత మీదే...
- నేతలారా యువత గురించి ఆలోచించండి ...
- ప్రముఖ సామాజికవేత్త రవీంద్రనాథ్ ఠాగూర్

**కూసుమంచి అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) :** పాలేరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉండటంతో పాటుగా , అధికంగా ఈ సంవత్సరం మద్యం దుకాణాల లైసెన్సులు ఇవ్వడంతో ,నేటి యువత ముఖ్యంగా కొంతమంది, తెలిసి తెలియక ,మద్యం వల్ల ప్రమాదాల మీద అవగాహన లేక,వాటికి బానిసలై, తమ భవిష్యత్తును, ఆరోగ్యాలను ఖరాబ్ చేసుకుంటున్నారు అని ప్రముఖ సామాజికవేత్త ,నేటి యువతకు ఆదర్శమూర్తి , సోషల్ మీడియా ద్వారా ఆపదలో ఉన్నటువంటి ఎంతోమంది ప్రజలకు అప్పన్న హస్తాన్ని అందిస్తూ , యువతను చైతన్య పరుస్తూ ,సహాయ సహకారాలు అందిస్తున్న, రవీంద్రనాథ్ ఠాగూర్ ,యువత గురించి తమ యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ, బెల్ట్ షాపులు అనే పదమే ఎక్సైజ్ శాఖ దృష్టిలో లేదు, దానికి చట్టబద్ధత లేదు.. అవి క్లోజ్ చేస్తే చాలా మంది యువకులు బాగుపడతారు.. అని తన యొక్క బాధను తెలిపారు, యుక్త వయసులో ఉన్నవారు , చదువుకునేవారు , చిన్నలు, పెద్దలు, అనే తేడా లేకుండా , ప్రతివాళ్లు మద్యానికి బానిసలు అవుతున్నారని తన బాధను వ్యక్తం చేస్తున్నారు, విస్తృత మద్యం అందుబాటు లోకి ,వచ్చి, విస్తృత వినియోగానికి మూల కారణం , అయ్యింది నేటి మద్యం పాలసీ అని , ఈ దరిద్రాన్ని నెక్స్ట్ వచ్చే ఏ ప్రభుత్వమైనా ఆపకపోతే బీపీ, సుగర్, కిడ్నీ , లివర్, హార్ట్ ఎటాక్, జబ్బులతో యువత ప్రాణాలకు ప్రమాదాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ,



నేడు పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి ప్రజల ఆరోగ్యాల గురించి ఆలోచించి , యువత గురించి ఒక మంచి ఆలోచన చేయాలని కోరారు.

# చంద్రబాబు విడుదల సందర్భంగా సంబరాలు

**కల్లూరు టౌన్ అక్టోబర్ 31(మనం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళ వారం జైలు నుంచి మధ్యంతర బెయిల్ పై విడుదలైన సందర్భంగా తెలుగు దేశం నాయకులు కాంగ్రెస్ నాయకులు సంయుక్తంగా కలిసి కల్లూరు టౌన్ లో ఉన్న బెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల రంగారావు ప్రభాకర్ చౌదరి,మూకర విజయరావు తాళ్ల వెంకటేశ్వర రావు, పోట్రు సత్యం,ఎనముల రాము,ఏనుగు సత్యంబాబు,శివ నాయక్ , భరత్ బాబు ,జాస్తి



శ్రీనివాసరావు,ఏడుకొండలు టిడిపి ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ కి ఘన నివాళి



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పట్టణం, కొండూరు సుధాకర్ క్యాంపు కార్యాలయంలో భారతదేశపు మొదటి మహిళా ప్రధాని, భారతరత్న, శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్.ఈ కార్యక్రమంలో, ఉడతనేని అప్పారావు , కొత్తూరు కోటేశ్వరరావు , శ్రీనివాస్ మందపాటి ముత్తా రెడ్డి , మల్లెడ్డి పూర్ణచంద్రారెడ్డి , మందపాటి రవీంద్ర రెడ్డి , వెంకటనారాయణ రెడ్డి , దొడ్డ కిషోర్ , దొడ్డ అమ్ములు , సత్యనారాయణ , ధరావత్ నాగరాజు , ఖాదర్ వలీ , నాగేశ్వరరావు , హనుమంతరావు , అయ్యప్ప , వీరస్వామి , కంభంపాటి కాంతారావు , దాసరి గంగులు , యంగల సురేష్ , దుబ్బుకు చందు , తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు బెయిల్ పై విడుదల పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హర్షం



**సత్తుపల్లి అక్టోబర్ 31(మనం న్యూస్):** అక్రమ కేసుల్లో అరెస్టై రాజమండ్రి జైలులో గత యాభై రోజులుగా ఉన్న ఏపీ మాజీ ముఖ్యమంత్రి..టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హైకోర్టు మధ్యాంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హర్షం వ్యక్తం చేశారు . రాజకీయంలో ఉన్నప్పుడు నాయకులపై అక్రమ కేసులు పెట్టడం గర్హనీయం.. ఎలాంటి మచ్చలేని మాజీ సీఎం చంద్రబాబు ని అరెస్టు చేసి ఇలా రాజకీయ వేదింపులకు గురి చేయడం బాధాకరం.. మంగళవారం హైకోర్టు బెయిల్ ఇవ్వడం చాలా సంతోషం..అయురారోగ్యాలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండాలని ..చెడుపై అంతిమంగా మంచి విజయం సాధిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

## నారాయణరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టేషనరీ కిట్లు అందజేత



**ఎర్రుపాలెం, అక్టోబర్ 31 (మనం న్యూస్):** మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు యరమల నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందడంతో గురువారం దశదినకర్మ, సంస్మరణ సభ జరగనుండడంతో వారి కుటుంబ సభ్యులు నూతన సంప్రదాయానికి తెరతీస్తూ ఆయన జ్ఞాపకార్థం మంగళవారం మండలంలోని 43 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, స్వగ్రామాలు మీనవోలు, భీమవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మొత్తం 1753 మందికి 2,20,000/- రూపాయల విలువ చేసే స్టేషనరీ,నోట్ పుస్తకాల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, నారాయణరెడ్డికుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింట సౌభాగ్యం

## ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకల్లో మట్ట రాగమయి

**కల్లూరు అక్టోబర్ 31 (మనం న్యూస్):** ఉక్కు మహిళ, భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం మహిళా నేత మట్ట రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉక్కుమహిళ, మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి, గరీబో హటావో, బ్యాంకుల జాతీయకరణ వంటి గొప్ప సంస్కరణలు చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. అటువంటి మహిళా నాయకులున్న చరిత్ర కలిగిన దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సముచిత గౌరవం దక్కడం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యక విలువలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం తథ్యమని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఇంటింటా సౌభాగ్యం తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివ కుమార్ నాయక్, ఏనుగు సత్యబాబు, ప్రభాకర్ చౌదరి, ఇబ్రహీం, దారా రంగ, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, కృష్ణారెడ్డి, తురవలి, మెచ్చ వెంకటేశ్వరావు, ఉస్మాన్, ఎనుముల రాము, తూము నరసింహారావు, తాళ్ల వెంకటేశ్వరావు, పంతులు, ప్రసాద్, పుల్లయ్య, అప్ప స్వామి, సురేష్, కృష్ణయ్య, నగేష్ , కిషోర్ ,నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం, బీఆర్ఎస్ నుంచి 75 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

**తిరుమలాయపాలెం అక్టోబర్ 31 (మనం న్యూస్):** పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికిలి కేశవాపురం గ్రామానికి చెందిన.. తిరుమలయపాలెం మండలం కే శవాపురం గ్రామానికి చెందిన 50 సిపిఎం కుటుంబాల వారు కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో..జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో మంగళవారం హస్తం గూటికి చేరారు. సాయి గణేష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పొంగులేటి శీనన్న అందరికీ అందుబాటులో ఉంటారని, అండగా నిలుస్తారని తెలిపారు. సిపిఎం నుంచి కాంగ్రెస్లో చేరిన వారిలో బెజ్జబోయిన రాంబాబు, పెంకటి నర్సయ్య, రమేష్, ఉప్పయ్య, ప్రేమ్, పవన్, శ్రావణ్ కుమార్, సాయి కుమార్, శ్రీను, జమ్ముల రమేష్, సాయి చంద్, బొందయ్య, ముత్తయ్య, మల్సూరు, తోట వెంకన్న, శోభన్, అశోక్, నరేందర్ తదితరులు ఉన్నారు. బోడియా తండా నుంచి..: కూసుమంచి మండలం బోడియా తండాకు చెందిన 25 మంది బీఆర్ఎస్ నాయకులు పొ%శీ%గులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. భూక్య వెంకన్న నాయక్, బోడ వీరూ, బాధావత్ సునీల్, భూక్య నామా ఆధ్వర్యంలో వార్డు సభ్యులు బాదావత్ చిన్ని హరియా, బోడ మురళి, అచ్చమ్మ సేవియా, నాయకులు బాదావత్ నాను, భూక్య బాలాజీ, హుస్సేన్, వెంకన్న, బానోత్ బానియా తదితరులు చేరారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

**మధిర, అక్టోబర్ 31 ( మనం న్యూస్):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరా మయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణా నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం బాబు, మువ్వా వెంకయ్య బాబు, పారుపల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, టీవీ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు,,

గద్దల విజయ్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళు ్ర కోన సుచరిత, పువ్వాళ ఇందుమతి, సిద్ధంశెట్టి తేజ, బాహటం వనజ, కోమాకుల రమ, లక్ష్మీ స్వాతి, అద్దంకి మంజీరా, యన్నం రజిని. మరియు వివిధ హెూదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కొమ్ము నాగమ్మ పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముత్తినేని వీరయ్య

**నేలకొండపల్లి అక్టోబర్ 31 (మనం న్యూస్)** : నేలకొండపల్లి మండల%శీ% నాచేపల్లి గ్రామపంచాయతీ లో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన కొమ్ము నాగమ్మ మరియు కొన్ని రోజుల క్రితం మరణించిన గుగులోత్ దేవిశ్రీ కుటుంబాలను పరామర్శించి పార్థివ దేహానికి, చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ ముత్తినేని వీరయ్య పరామర్శించిన వారిలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్, గ్రామ 2 వ వార్డు మెంబర్ ధనావత్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు మోర్ బిక్షం, కాకుమాని రామారావు, నల్గొండ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, గోగుల తిరపయ్య, యువజన నాయకులు ,కాలపంగు బాబు, కర్రి కృష్ణ ,నెమలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుంది: లింగాల కమల రాజు



**మధిర, అక్టోబర్ 31 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాన్ని ప్రోత్సహిస్తుందని దుబ్బాక బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై అత్యాయత్నం హేయమైన చర్యని లింగాల కమల రాజు అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సీటు కోసం 400 మందిని పొట్టన పెట్టుకొన్న చరిత్ర కాంగ్రెస్ కు ఉందన్నారు. కాంగ్రెస్కు హత్యా రాజకీయాలు కొత్త కావన్నారు. ఐటీ విషయంలో హైదరాబాదు నేడు బెంగళూరును దాటిపోయిందన్నారు. అక్కడ బిజెపి మత విధానాలే ఐటీ విషయంలో బెంగళూరు వెనకబడిందన్నారు. నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో విద్యుత్తులు అభివృద్ధిలో భారతదేశానికి తలమానికంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, ఎటువంటి హత్య రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్థానిక టిఆర్ఎస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లింగాల కమల రాజు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో శీలం వెంకటరెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, కనుమూరు వెంకటేశ్వరరావు,రావూరి శ్రీనివాసరావు, అప్పారావు, బివిఆర్ పాల్గొన్నారు.

## భట్టి గెలుపే లక్ష్యంగా మల్లు నందిని విక్రమార్కప్రచారం



**మధిర, అక్టోబర్ 31 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని 9, 10 డివిజన్లో ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయబోయే హామీలను ప్రతి ఒక్కరికీ వివరించారు.. వచ్చే ఎన్నికల్లో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ తొమ్మిదేళ్లు కేసీఆర్ ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టుకోడానికి 5 లక్షలు, కాంగ్రెస్ పార్టీ మహిళలకు భరోసా పథకం కింద 2500 రూపాయిలు ఇస్తుందన్నారు, ప్రతి గృహిణి కి 200 యూనిట్ల లోపు ఇంటికి విద్యుత్ ఉచితం అన్నారు. కాంగ్రెస్ వస్తే ఇచ్చిన హామీలు మొత్తం కచ్చితంగా అమలు చేస్తుందని, గత పదేళ్లుగా పేదలను పీడించిన ఈ ప్రభుత్వం పోతే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 కే గ్యాస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**తిరుమలాయపాలెం అక్టోబర్ 31( మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కళాశాలలో విద్యార్థులతో అధ్యాపకులు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి ఆదర్శవంతుడని ఆయన భావితరాలకు శ్రేయస్సుకోసం నిరంతరం ఎంతో శక్తివంచలేకుండా కృషి చేశాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ పి వో యూనిట్ రామయ్య ఆధ్వర్యంలో జరిగినాయి ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు పి నారాయణరావు మురళీకృష్ణ నర్సిరావు శ్రీధర్ కుమార్ సతీష్ మధు లలిత జయశ్రీ పాల్గొన్నారు.

# పాలేరు గడ్డమీద పుట్టాను మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

## పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం అక్టోబర్ 31( మనం న్యూస్):** పాలేరు గడ్డమీద పుట్టాను మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి అని పాలేరు ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలపగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కందాళ ఉపేందర్ రెడ్డిని బరిలో నిలపగా మొట్టమొదటిసారిగా తిరుమలయపాలెం మండలంలోని జగన్నాధపురం కొక్కిరేణి ఎర్రగడ్డ తిమ్మకపేట తాళ్ళచెరువు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన మహిళలు కుంకుమ హారతి మహిళల కోలాటం డబ్బుకు వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపారని మూడోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని పాలేరు నియోజకవర్గం లో ప్రతి గ్రామంతోపాటు గడపగడపకు తిరుగుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపానని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేస్తున్న నాకు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి నన్ను ఆశీర్వదించాలని ప్రజలకు మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ గడ్డలో పుట్టిన నన్ను కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారిని నమ్మితే మోసపోతారని వచ్చేవారంతా పదవులను ఆశించి రాజకీయ లబ్ధి కోసమేనని పేదలకు సేవ చేసే వారిని గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఎంపీపీ బోడమంగిలాల్ డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ సర్పంచులు దేవరం దేవేందర్ రెడ్డి వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి బండ్ల విజయ సురేష్ గంట నిర్మల కృష్ణ అలావత్ జ్యోతి శ్రీను వీరబోయిన మౌనిక శ్రీనివాస్ జోగుపర్తి వెంకటేశ్వర్ల వంచర్ల అలివేలు మంగ సత్యనారాయణ రెడ్డి ఆలుష్యం నాగేశ్వరావు గడిపూడి రాజా పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సి.బి.ఎస్. క్లస్టర్ 7వ అథ్లెటిక్ మీట్ లో సాయిస్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థి ప్రతిభ



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) :** ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సి.బి.ఎస్.ఇ క్లస్టర్ 7వ అథ్లెటిక్ మీట్ 2023-24 పోటీలు నల్లూరి సెయింట్ మ్యాథ్యూస్ పబ్లిక్ స్కూల్ విజయవాడ నందు నిర్వహించగా, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బి.గంగారం లోని సాయి స్ఫూర్తి డి.ఎ.వి. స్కూల్ విద్యార్థిని ఏలేటి షణ్ముఖ, నాగ సాయి, గౌరీ ప్రియ అండర్ 14 విభాగంలో షాట్ పుట్ క్రీడలో కాంస్య పథకాన్ని సాదించింది.

ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శేష సాయి శ్రీ మాట్లాడుతూ, 67 సి.బి.ఎస్.ఇ స్కూల్స్ పాల్గొన్న ఈ పోటీలకు పాఠశాల నుంచి మొత్తం తొమ్మిది మంది విద్యార్థులను పంపగా వారు ఉత్తమ ప్రదర్శన కనబరిచి నాలుగు ఐదు స్థానాల్లో నిలిచారని, గౌరీ ప్రియ కాలస్యమును సాధించడం గొప్ప విజయం అని కొనియాడారు.విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి కె. కుమారస్వామి, పి.ఇ.టి ఎ. సత్య స్వరూపిణి లను, విజేతలను, సాయి స్ఫూర్తి హానరరీ చైర్మన్, ఎంపీ (మెంబెర్ అఫ్ పార్లమెంట్ ) డాక్టర్ బండి పార్థసారది రెడ్డి , డి.ఎ.వి తెలంగాణ జోన్ సి అండ్ డి రీజనల్ ఆఫీసర్ వి.ఎస్.ఎన్.కె. శేషాద్రి , సాయి స్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద , సాయి స్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డాక్టర్. సి.హెచ్. విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు నాయుడు విడుదలతో టిడిపి శ్రేణుల హర్షం వ్యక్తం



**మధిర, అక్టోబర్ 31 (మనం న్యూస్ ):** స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు.53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్ లో వున్న చంద్రబాబు , హైకోర్ట్ ఆదేశాలపై మంగళవారం విడుదలయిన సందర్భంగా మధిరలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తిన బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేసారు.సుందరయ్య చౌరస్తాలో కార్యకర్తలను ఉద్దేశించి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, బాబు కేసులో సత్యమే గెలిచిందని, పైశాచిక మనస్తత్వంతో జగన్ రెడ్డి ఎన్ని యిబ్బందులు పెట్టినా, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. చంద్రబాబు న్యాయపోరాటంలో తొలి విజయం ఈ బెయిల్ రావటమని, జగన్ రెడ్డికి స్నేహ హస్తం అందిస్తున్న కెసిఆర్ ఓటమే లక్ష్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ బాబు పై అక్రమ కేసుల బనాయించటంలో సూత్రధారులు, పాత్రధారులధారులు మోడీ, జగన్ రెడ్డి లు వాళ్లకు వంతపాడే కెసిఆర్ లను ప్రజలు పాతాళానికి తొక్కేరోజు దగ్గరలో వుందని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ మండలాధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు,టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి రాణి, జిల్లా మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, టిడిపి సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు, చటారి ముసలి, పాశం రామనాథం, రావి కోటేశ్వరరావు, వట్టికొండ నాగేశ్వరరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వరరావు, చావా శివాజి, గడ్డం రమేష్, మేడా వెంకటేశ్వరరావు, దేవభక్తుని వెంకట్, యడవల్లి నాగభూషణం, జట్ల సత్యనారాయణ, నూకారపు నరసింహారావు, షేక్ జాని, కర్నాటి వీరభద్రరావు, నాగులంచ శ్రీను, నెల్లూరి రవి, చావా రాము, తేళ్ల శివ కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, పత్తిపాటి కృష్ణారావు, ఐటిడిపి బాధ్యులు యర్రం వెంకట కృష్ణ, అనుమోలు సతీష్ చెరుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొని స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి బాబు విడుదలపట్ల హర్షం వ్యక్తం చేసారు. .

# కాలిపోయిన దళిత మహిళ ఇల్లు

- గట్టు సింగారంలో విషాదం
- కాలి బూడిద అయిన సామాగ్రి



**కూసుమంచి , అక్టోబర్ 31 ( మనం న్యూస్ ) :** మండలంలోని గట్టుసింగారం గ్రామంలో ఒక నిరుపేద దళిత మహిళ ఇల్లు కరెంట్ షార్టుసర్క్యూటితో గట్టుసింగారం గ్రామంలో ఒక నిరుపేద దళిత మహిళ ఇల్లు దగ్ధమైనట్లుగా గ్రామస్తులు భావిస్తున్నారు, ఇంట్లో వంటరిగా నివసించే మహిళ గ్రామంలో పని ఉండి వెళ్లి వచ్చేసరికి ఇల్లు మొత్తం కాలిపోతుంది చూసి లబోదిబోమని మొత్తుకున్నది, తనకు భర్తతనకు భర్తలేదు ఒంటరి మహిళళ ఉన్న ఒక్క కొడుకు హైదరాబాదులో కూలి నాలు పనులు చేసుకొని జీవిస్తున్నాడు, ఇంట్లో ఉన్నటువంటి టీవీ , వంటసామగ్రి ,బట్టలులు ,బియ్యం ,తినుబండారాలు ,మొత్తం ఖాళీ బూడిదైపోయినాయి, తినటానికి తిండి లేక, కట్టుకుంటానికి బట్టలేక, తన బ్రతుకు రోడ్డున బడ్డదని లబోదిగోమని ఏడుస్తూ కూర్చున్నది, గ్రామస్తులు ఆమె దీనవస్థను చూసి బాధపడుతున్నారు, గ్రామంలో పేద ప్రజల మనిషి ఆలేటి రాంబాబు ఆ దళిత మహిళ దీనవస్థను చూసి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాడు , రాజకీయ పార్టీలు , ఆ పార్టీల నాయకులు ఆ మహిళను ఆదుకోవాలని ప్రజలందరికీ చేతులెత్తి నమస్కరిస్తూ కోరుతున్నాడు ,చలికాలం కావడంతో ఆ మహిళ పరిస్థితి ఏంటని గ్రామస్తులు వాపోతున్నారు , ఎవరైనా దాతలు ముందుకు వచ్చే ఆ మహిళకు సహాయం అందించాలని , అధికారులు కూడా సాయం చేయాలని గ్రామస్తుల్ను

# నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి

## న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (మనం న్యూస్):** భూమి, భుక్తి,విముక్తి కొరకు ప్రాణాలర్పించిన సిపిఐ (ఎంఎల్) అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించాలని, నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ విప్లవ శ్రేణులకు,సానుభూతి పరులకు పిలునివ్వటం జరిగింది ఈరోజు బచ్చోడులో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కొరకు,ఆదివాసి,గిరిజన,దళిత హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ అమరవీరులకు నివాళులు అర్పించాలని, భారత విప్లవ పోరాటాలలో ఎంతోమంది అమరవీరులు తమ ఉన్నతమైన చదువులని,ఉద్యోగాలని ,కుటుంబాలని వదిలేసి పేద ప్రజల కోసం ప్రాణాలను గడ్డి పోచవలె వదిలారని వారి త్యాగాల ఆశయాల సాధనలో మనందరం పోరాటాలు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివాసి,గిరిజన,దళితుల హక్కులను తెలియజేసి లక్షలాది ఎకరాల భూములను పంచి వెనకబడిన గ్రామాలకు విద్య, వైద్యం, విద్యుత్తు, రోడ్డు, రవాణా, కనీస సౌకర్యాల కోసమే పోరాటాలు నిర్వహించి గోదావరి లోయ పరిహాక ప్రాంతంలో లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర ఈ నక్సల్బారి ,ప్రతిఘటన ఉద్యమానిదేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గౌరెపాటి వీరస్వామి, అచ్చ ఉప్పలయ్య,పోలేపొంగు నాగయ్య, బ్రహ్మాచారి, సబ్బీర్ మండల కార్యదర్శి గౌరెపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలు



**పినపాక, అక్టోబర్ 31(మనం న్యూస్ ):** పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం స్వర్గీయ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూభారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అన్నారు.ఇందిరాగాంధీ మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కూతురు అని ఈమె పూర్తి పేరు ఇందిరా ప్రియదర్శిని అని తెలియజేశారు. ఇందిరా గాంధీ మన దేశానికి మూడవ ప్రధానమంత్రి, మన దేశానికి నాలుగు సార్లు మొత్తం 16 సంవత్సరాలు ప్రధానమంత్రిగా వ్యవహరించారనీ, పేద బుడుగు బలహీన వర్గాల ప్రజలకు భూములు,ఇల్లులు పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరా గాంధీ కి దక్కుతుందన్నారు.తనను కాపాడమని నియమించుకున్న అంగరక్షకులే ఆమె సొంత ఇంటిలో దారుణంగా తుపాకులతో కాల్చి హతమర్చారాన్నారు.భారత చరిత్రలో హత్యకు గురైన మొట్టమొదటి భారత ప్రధానమంత్రి కూడా ఇందిరా గాంధీ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘనత ఇందిరా గాంధీ కుటుంబానికే దక్కుతుందనీ, దేశ ప్రజలకు ఇందిరా గాంధీ చేసినటువంటి సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి లింగయ్య, పూనెం వెంకటేష్, వీరముష్టి మురళి, గట్టయ్య, బడే కృష్ణ, యాలం బుచ్చిబాబు, నవాతి శ్రీను, సీతయ్యాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**దమ్మపేట, అక్టోబర్ 31(మనం న్యూస్):** దమ్మపేట మండలం మండలపల్లి గ్రామంలో సాయిల నరసింహారావు ఆకుల కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మండలపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు చీదర నాగమణి. సొడం సీత కొర్సా పోలమ్మ తోలం లక్ష్మి సోయం కృష్ణవేణి అను ఐదుగురు బి ఆర్ యిస్ పార్టీ ని వీడి ఆలపాటి రామచంద్ర ప్రసాద్ జారీ ఆదినారాయణ గారి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో రావు గంగాధరరావు ఎర్ర గొర్ల రాదయ చిన్న శెట్టి యుగంధర్ రావు పండు రొయ్యల కుమార్ ఆళ్ల పండు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన



**దమ్మపేట, అక్టోబర్ 31(మనం న్యూస్):** దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ తండ్రి దొడ్డ చిన్న వెంకటేశ్వరరావు అనారోగ్యంతో బాధ పడుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు సత్తుపల్లిలోని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మండవ సత్యనారాయణ(సత్య),రాయల నాగేశ్వరరావు,దొడ్డ నాగేశ్వరరావు,బాల శ్రీను, సర్పంచ్ లు తాటి అశోక్, సున్నం రాము,తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**దమ్మపేట, అక్టోబర్ 31(మనం న్యూస్):** దమ్మపేట గ్రామానికి చెందిన ప్రత్యూష ప్రమాదవశాత్తు లారీ కిందపడి మృతి చెందడం జరిగింది వివరాల్లోకి వెళితే భర్త సోమిరెడ్డి నాగకిరణ్ రెడ్డి తన భార్య ప్రత్యూష ను కుమార్తె రిత్విక కలిసి సత్తుపల్లి కంటి ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తుండగా ముష్టిబండ శివారులో వెనక నుండి లారీ ఢీకొనడంతో ప్రత్యక్ష అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ఈ ప్రమాదం లారీ డ్రైవర్ అతివేగంతో వచ్చి టీవీఎస్ ని బండిని అతివేగంగా గుద్దడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని భర్త నాగ కిరణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# సింగరేణిలో 'జాతీయ ఐక్యతా దినోత్సవం'

### - పటేల్ కృషి వల్లనే సమగ్ర భారత దేశం అవతరించింది :సింగరేణి డైరెక్టర్స్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినం సందర్భంగా నిర్వహించుకునే "జాతీయ ఐక్యతా దినోత్సవ" కార్యక్రమాన్ని ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిధులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2014 నుండి ప్రతీ సంవత్సరం అక్టోబర్-31 న భారత దేశ తొలి హెూంమంత్రి మరియు ఉప ప్రధాని గౌరవ భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగి సమగ్ర భారత దేశం అవతరించిందని అన్నారు. ఐకమత్యంతో జాతి మత విభేదాలు లేకుండా ఉంటే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్రాన్ని దేశాన్ని కూడా కాపాడుకోవటంతో పాటు దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించటమే ఈ "జాతీయ ఐక్యతా దినోత్సవ" ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భారత రత్న సర్దార్ వల్లభాయి పటేల్ స్పూర్తితో ఐకమత్యం తో అన్నీ కార్మిక సంఘాలు, అధికారులు, కార్మికులు ఒకే కుటుంబంలా పని చేసినట్లయితే మన సంస్థ కూడా రక్షణతో ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచుకొని మరిన్ని లాభాలను సాధిస్తుంది అని తెలిపారు. అనంతరం సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు సమగ్రతా ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో జిఎం (సిపిపి) జక్కం రమేష్, జిఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్సి) కె. బసవయ్య మరియు కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## 11వ బ్యాచ్ సెక్యూరిటీ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభం

### - బి.ఆర్. దీక్షితులు జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ)



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** యస్ పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ నందు 11వ బ్యాచ్ సెక్యూరిటీ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభోత్సవానికి బి.ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి శిక్షణ అనేది ముఖ్యమని, శిక్షణా కార్యక్రమాల ద్వారా మానసిక, శారీరక ధారుద్యం, వృత్తి నైపుణ్యం మెరుగు పడుతుందని, యాజమాన్యం దృష్టిలో యస్ అండ్ పిసి విభాగం పనితీరుపై మంచి అభిప్రాయం కలిగి ఉన్నదని, యస్ అండ్ పిసి విభాగమును పటిష్ట పరచేందుకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ శిక్షణా కేంద్రంలో అన్ని ఏరియాల జమేదార్లు ఒకే వేదికపైకి రావడం మూలంగా పక్క ఏరియాలలో జరిగే పలు రకాల అవాంచిత సంఘటనలను సమర్ధవంతంగా ఏ విధంగా ఎదుర్కొన్నది ఒకరి అభిప్రాయలు ఒకరు పంచికోవడం వలన మన పనితీరును మరింత మెరుగు పరుచుకోగలమని తద్వారా డిపార్టుమెంటు అభ్యున్నతికి పాటు పడిన వారమవుతామని, ఈ శిక్షణ ద్వారా ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ విధులలో అన్వయించుకుంటూ డిపార్టుమెంటును ముందుకు తీసుకు వెళ్ళాలని కోరారు. యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బందికి బేసిక్ ట్రైనింగ్, రిఫ్రెషర్ ట్రైనింగ్, ఫస్ట్ ఎయిడ్ %ఽ% ఫైర్ ఫైటింగ్, అన్ ఆర్ముడ్ కంబాట్ ట్రైనింగ్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో శిక్షణనివ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా, రిఫ్రెషర్ ట్రైనింగ్ లో పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ మూడు విభాగాల్లో శిక్షణ నివ్వడం జరుగుతుందని, శారీరక, మానసిక ధారుద్యం కొరకు పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ లో బోధన ద్వారా సెక్యూరిటీకి సంబంధించిన విధులలో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమములో యన్.వి. రమణ, కార్పోరేట్ జూనియర్ ఇన్ స్పెక్టర్, జమేదార్లు, అన్ని ఏరియాల సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :**కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య అధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య మాట్లాడుతూ, భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రి 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు 1980 లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసిందని, జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం తీసుకోకుండా పనిచేసిందని, దేశ అభివృద్ధి కోసం, పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, గరీబీ హటావో నినాదాన్ని తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇందిరా గాంధీ అనేక కార్యక్రమాలు చేసి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించిందినీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ, గంటి రాంచేందర్, నాగేందర్,మొద్దు శీను తదితరులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ముగ్గురు ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 29,30 తేదీన హైదరాబాద్ లో జరిగిన ఏఐవైఎఫ్(అఖిల భారత యువజన సమాఖ్య) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి షేక్ నాగుల్ మీరా, బోయిన విజయ్ కుమార్, బరిగెల భూపేష్ కుమార్ ను ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిలోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిలో అవకాశం కల్పించినందుకు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.

# సర్దార్ వల్లబాయ్ పటేల్ కు ఘన నివాళి

## సంస్థానాల విలీనంలో ఆయన కృషి అమోఘం : – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**'భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** స్వాతంత్ర్య నంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన ఏక్తా దివాస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి గన నివాళు లర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలోని విలీనం చేసిన ఘనత అతనికే దక్కుతుందని చెప్పారు. ఇంగ్లాండ్ లో భారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితులై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర ఉద్యమంలో పాలుపంచుకున్నాడని చెప్పారు. దేశ విభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాక చక్యంతో అణిచివేశారని ఆమె చెప్పారు. పటేల్ జాతీయ సమైక్యతకు ప్రతికనీ, భారత ప్రథమ హెూంశాఖ మంత్రిగా దేశ ప్రజలకు అమూల్యమైన సేవలు అందించారని అతని సేవలను కొనియాడారు. స్వదేశీ సంస్థలను విలీనం చేసి దేశ ఐక్యతకు పాటుపడ్డారని చెప్పారు. అనంతరం అధికారులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూధన్ రాజు, డిపిఓ రామకాంత్, డి ఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, డి ఎస్ ఓ రుక్మిణి దేవి తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చా నాగేశ్వరరావు గెలుపు కోసం విస్తృత ప్రచారం...

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు...



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 31(మనం న్యూస్) :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపు కోసం వెంకటాపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఆత్మీయంగా పలకరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మంగళవారం మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల ఉమామహేశ్వరరావు, చల్లా రాంబాబు, పుల్లారావు,జవ్వాజి వీరభద్రం, కుర్సం శివ, కుర్సం బాలకృష్ణ,నాగేంద్ర,శివ, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, గాదె సత్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొత్తులు కుదరని పక్షంలో అశ్వారావుపేట బరిలో సిపిఎం



**ములకలపల్లి, అక్టోబర్ 31(మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి ఇప్పటి వరకు జరుతున్న చర్చలు విఫలమై పొత్తులు కుదరకపోతే ఖచ్చితంగా అశ్వారావుపేట బరిలో సిపిఎం ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య స్పష్టం చేశారు ఈరోజు ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల సీట్లు సర్దుబాటు కోసం కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వంతో సిపిఎం చర్చలు జరుగుతున్నాయని పొత్తు కుదరని యెడల సిపిఎం పోటీలో ఉంటుందని తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తూ అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నిత్యం ప్రజల మద్యనే ఉంటూ పోరాటాల సమయంలో అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు జైలు జీవితం గడిపారని నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనులకు పోడు భూములకు పట్టాలు రావడం లో సిపిఎం పాత్ర కీలకమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు నాయకులు వూకంటి రవికుమార్ గోపగాని లక్ష్మీ నరసయ్య గడ్డం వెంకటేశ్వర్లు గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్యలో ఉంటే వారే గుర్తుంచుకుంటారు

## -25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రజా పోరాటాలు : బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఎదురైనా నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకులను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని బిక్కుతండా,సోములగూడెం, జగన్నాధపురం, రంగాపురం గ్రామాలలో బీఎస్పీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజా జీవితంలో ఉంటూ ఎన్నో అలుపెరుగని పోరాటాలు ప్రజాపక్షంలో నిలిచి చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా అనుక్షణం ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండబెట్టడం జరిగిందని,పాల్వంచ మండలంలో చాలా గ్రామాలలో కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా పాలకుల వైఫల్యం అని ఆరోపించారు. అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే గ్రామాల రూపురేఖలు మారుతాయని అన్నారు. కేవలం అభివృద్ధి ముసుగులో అందినకాడికి దోచుకోవాలనే అత్యాశ వల్లే పరిస్థితి ఇలా మారిందని అన్నారు. గ్రామాలలో నెలకొన్న చీకట్లు తొలగి వెలుగులు విరజిమ్మాలంటే ఖచ్చితంగా ఈసారి బీఎస్పీకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకే రకమైన ఒక్కరినే ఎన్నుకోవడం వల్ల అభివృద్ధి జరగదని అన్నారు. మార్పు దిశగా ఆలోచన చేసినప్పుడు మాత్రమే నియోజకవర్గ రూపురేఖలు మారుతాయని స్పష్టం చేశారు రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి చెందిన ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతిని కుమారి, కోలా మల్లికా, యేర్రంశట్టి రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ..

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..




**కరకగూడెం అక్టోబర్ 31 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అన్నారు. పేద బుడుగు బలహీన వర్గాల ప్రజలకు భూములు,ఇల్లులు పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరా గాంధీకి దక్కుతుందన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘనత ఇంద్ర కుటుంబానికే దక్కుతుందనీ, దేశ ప్రజలకు శ్రీమతి ఇందిరా గాంధీ చేసినటువంటి సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎర్ర సురేష్, మండల కార్యదర్శులు షేక్ రఫీ,చందా నాగేశ్వరరావు, మండల నాయకులు జలగం కృష్ణ, కండె ధనుంజయ్, ఈసం కృష్ణ, గాంధర్ల రామనాథం, గోగు సాయికుమార్ పాల్గొన్నారు..

# కార్మిక వర్గ రాజకీయ పార్టీలతోనే కార్మిక వర్గం నిలబడాలి : సునీల్ కుమార్

భద్రాచలం, అక్టోబర్ 31( మనం న్యూస్): భద్రాచలం పట్టణ ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు బత్తుల నరసింహులు అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు. సునీల్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గ దృక్పథం ఉన్న రాజకీయ పార్టీలకే కార్మిక వర్గం మద్దతు పలకాలని,నిరంతరం కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీలకు భద్రాచలం నియోజవర్గంలో కార్మిక వర్గం మద్దతు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా బూర్జువా వర్గాలు కార్మిక వర్గాన్ని మభ్యపెట్టినందుకు ఎన్నికల తాయిలాలు పట్టుకొని వస్తున్నారని, వాటిని నమ్మి కార్మిక వర్గం మోసపోవద్దని అన్నారు.. ఏఐటీయూసీ. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మద్దతు తెలిపే రాజకీయ పార్టీలకే భద్రాచలం నియోజవర్గంలో పట్టం కట్టాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ. ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ రాయల రాములు .పట్టణ కోకన్వీనర్ లంకపల్లి విశ్వనాథ్. చాడ శోభన్ బాబు. గుంజ చెన్నకేశవ. వింజం నాగసాయి. జక్కం గోపి .చిట్టిమల్ల అనిల్. బైరు వరలక్ష్మి .గాడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరా గాంధీ వర్ధంతికి ఘనంగా నివాళి

**భద్రాచలం, అక్టోబర్ 31 (మనం న్యూస్) :** దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని,మహిళా శక్తిని లోకానికి చాటి చెప్పిన వీరవనిత, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భద్రాచల శాసనసభ్యులు వీరయ్య నివాసంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి భద్రాచల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. నివాళి కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతరెల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుపతయ్య, బంధం శ్రీనివాస్ గౌడ్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,రాగం సుధాకర్,శ్యామ్,కొలపుడి వరుణ్,మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత,ఎస్ కే వసీమా,ఎస్ కే హసీనా,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి

**భద్రాచలం, అక్టోబర్ 31 (మనం న్యూస్ )** వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భద్రాచలం జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ జి బాలకృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్రను ఆయన చేసిన గొప్పతనాన్ని అతని "ఐరన్ మ్యాన్ " గా పిలుస్తారని నేషనల్ యూనిటీ డే గా ఈరోజు జరుపుకుంటున్నామని అన్నారు. "రాష్ట్రీయ ఎక్త దివస్ " ప్లేర్జ్ ని విద్యార్థిని విద్యార్థులకు తో కలిసి చేసారని తెలిపారు.. అనంతరం కళాశాలలో డాక్టర్ చైతన్య వారి బృందం, కళాశాలలో ఎం ఎల్ టి విద్యార్థిని విద్యార్థులు, స్టాఫ్ సహాయంతో విద్యార్థినీ విద్యార్థులు అందరికీ కూడా బ్లడ్ గ్రూప్, మెడికల్ చెకప్ డాక్టర్ చైతన్య గారితో పరీక్షించడం జరిగిందని తెలిపారు... ఈ కార్యక్రమంలో జయప్రసాద్, స్వప్న మేడం, వసుంధర మేడం, నాగకుమారి,సబితా మేడం ఇంకా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**

**- గత ఎన్నికల్లో 166 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తింపు**

**-ఓటర్ల ప్రలోభాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో పరిష్కారం**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటరు అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై రెవిన్యూ, డిఆర్డిఓ, విద్యా, పంచాయతీ, ఇంటర్మీడియట్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో 166 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించామని చెప్పారు. అట్టి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత కార్యక్రమాలు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిపిఆర్డీఓను ఆదేశించారు. మెప్మా, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పరిశ్రమల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో ఏమైనా ఆటంకాలు, అవినీతి కార్యకలాపాలు, ఓటర్లును ప్రలోభపెట్టే ఎటువంటి చర్యలనైనా సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేయుటపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ యాప్లో కేవలం 100 నిమిషాలలో పిర్యాదు దారునికి పరిష్కారం అందించబడుతుందని చెప్పారు. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సంబంధిత ఫ్లైయింగ్ స్క్వాడ్ టీముకు సమాచారం అందచేయడం జరుగుతుందని, 15 నిమిషాల్లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీము ఘటనా స్థలానికి చేరుకుని తదుపరి 30 నిమిషాల్లో ఏటిఆర్ నివేదికను రిటర్నింగ్ అధికారికి అందచేస్తారని చెప్పారు. రిటర్నింగ్ అధికారి ఆధారాలను పరిశీలించిన మీదట 40 నిమిషాల్లో అట్టి పిర్యాదుకు సంబంధించి తీసుకున్న చర్యలను సి విజిల్ యాప్ లో నమోదు చేసి పరిష్కరిస్తారని చెప్పారు. ఓటర్ హెల్పైన్ యాప్ ద్వారా ఓటర్లు వారి యొక్క పోలింగ్ బూత్ సమాచారం, ఓటరు కార్డులో మార్పులు, పోటీ చేయు అభ్యర్థుల వివరాలు, ఫలితాలు తదితర అంశాలను యాప్ ద్వారా పొందవచ్చునని చెప్పారు. రాజకీయ పార్టీలు మరియు వారి ప్రతినిధులు ఏమైనా సమావేశాలు, సభలు, ర్యాలీలు, వాహనాల ద్వారా ప్రచారం, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాల ఏర్పాటు, మైకు, డిజె ఏర్పాటు, హెలికాప్టర్స్ మరియు హెలిప్యాడ్ తదితర అనుమతులకు సంబంధించి 48 గంటలు ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి లేదా జిల్లా ఎన్నికల అధికారికి సువిధ కాండిడేట్ యాప్ లేదా సువిద వెబ్పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు లేదా జిల్లా ఎన్నికల అధికారి వారి అనుమతులకు సంబంధించిన డాక్యుమెంట్లును పోలీస్, రవాణా మరియు అగ్ని మాపక శాఖల అధికారులకు సిఫారసు చేసి వారి నుండి నో అబ్జక్షన్ సర్టిఫికేట్లును పొందిన తదుపరి ఆన్లైన్లో అనుమతులు జారీ చేయడం జరుగుతుంది. ఎన్నికల సంఘం ఇట్టి ఐటి (మొబైల్) అప్లికేషన్ దరఖాస్తులను ఎన్నికల నిర్వహణలో భాగం చేయడం ద్వారా ప్రజలకు, రాజకీయ పార్టీలకు వ్యయ ప్రయాసలను తగ్గిస్తుందని చెప్పారు. సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, స్వీప్ నోడల్ అధికారి త్రినాధ్ బాబు, పంచాయతీ అధికారి రమాకాంత్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, యువజన క్రీడల అధికారి పరందామరెడ్డి, డిపిఆర్ శ్రీనివాస్, తహసిల్దార్లు, యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండించిన రేగా

**మణుగూరు అక్టోబర్ 31 (మనం న్యూస్) :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, రేగా కాంతారావు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ హత్యాయత్నాన్ని ఆయన ఖండించారు, ప్రజా క్షేత్రంలో ఇటువంటి దాడులు కరెక్ట్ కాదన్నారు ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య విధంగా ఆయనను ఎదుర్కొనే సత్తా లేక ఈ విధమైన దాడులకు పాల్పడడం దారుణం అన్నారు దాడిని ప్రజాస్వామ్య వాదులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు, శాంతియుతంగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నా ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు ప్రజలు చేతుల్లో గెలవడం చేతకాక కాంగ్రెస్ నాయకులు దొడ్డి దారుణ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు దాడులను అందరు తిప్పి కొట్టాలన్నారు, కాంగ్రెస్ సకాలంలో తెలంగాణ ఇచ్చుంటే చాలా మంది ప్రాణాలు పోకుండా ఉండే వన్నారు సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగింది అన్నారు రైతుల కోసం సీఎం కేసీఆర్ ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నారు అన్నారు అలాగే పెట్టుబడి సాయం అందజేస్తురైతు బీమా చేస్తున్నట్లు తెలిపారు, ఎన్నికల ప్రచారం కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. 2014 తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ అప్పటినుండి సంక్షేమ పథకాలతో ప్రజల్లో వచ్చే ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి హేయమైన చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. రెండుసార్లు



ఎంపీగా చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి సౌమ్యడని మృదుస్వభావి అని ఇలాంటి హత్యాయత్నమ్ దాదాపు 15 సెంటీమీటర్ల లోతుకు కత్తిపోటు పడటంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్నారని తెలియజేశారు రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నో రకాల సంక్షేమ పథకాలతో రైతుబంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ప్రజలకు ఎంతోగా ఉపయోగపడే పథకాలతో కేసీఆర్ ముందుకు వెళుతున్నారు కూడా జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ముచ్చటగా మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ను ప్రజలు ఓట్లు వేసి దీవిస్తారని తెలియజేశారు. దుబ్బాకలో మా పార్టీ అభ్యర్థి అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి తప్పక గెలుస్తాడని భావించి ఇలాంటి హత్య రాజకీయం చేయడం సరికాదని ప్రజలు ఆలోచించి జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆశీర్వదిస్తారని దొంగలు టూరిస్టులు వస్తున్నారని ఇలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని చెప్పారు. సీఎం కెసిఆర్ పర్యటన భాగంగా ఇల్లందులో బహిరంగ సభ జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ వారికి కూడా ఆ రక్షణ కల్పించాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, మణుగూరు మండల అధ్యక్షులు ముత్యం బాబు, కుర్రి నాగేశ్వరరావు బొలిశెట్టి నవీన్ ఇంకా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2021 ఏప్రిల్ నుంచి చెల్లించాల్సిన పెండింగ్ ఏరియర్స్ ను తక్షణమే చెల్లించాలని అందుకు సింగరేణి సివిల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం నాడు కార్పొరేట్ సివిల్ డివైజియం శ్రీ పి రాజశేఖర్ గారికి ఏఐటీయుసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య లు కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం పెరిగిన డిఏ బాపతు ఏరియర్స్ డబ్బులను కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ల ద్వారా మరియు సింగరేణి కంపెనీ డైరెక్టుగా చెల్లించాల్సి ఉన్నది.వాటిని కొందరికి చెల్లించి ఇంకా అనేక మందికి చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర అసహనంతో ఉన్నారని, ఆందోళన చెందుతున్నారని తక్షణమే పెండింగ్ ఏరియర్స్ చెల్లింపుకు సింగరేణి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి శ్రీను,కిరణ్, అజయ్,పెద్దబాబు,సూర్య, బి,సైదుబాబు,నీలకంఠం,శంకర్,సవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావుతో కోనేరు చిన్ని భేటీ



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ కోనేరు సత్యనారాయణ (చిన్ని) మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశమై ఎన్నికలు, పలు అంశాలపై చర్చించారు. ఎన్నికల ప్రచారం,సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు, కేసీఆర్ భరోసా (మ్యానిఫెస్టో) పై ప్రత్యేకంగా చర్చించారు. గడపగడకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని ఈ సందర్భంగా చర్చించారు. సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కోనేరు సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## 40 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరిక



**మణుగూరు అక్టోబర్ 31 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 40 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు , ఈసందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఏ జెండానే బిఆర్ఎస్ ఎజెండా అని, పేదల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పతరిపించే నాయకుడు సీఎం కేసీఆర్ ని ఆయన అన్నారు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసి ఆచరణలో అమలు చేసిన ఏకైక రాష్ట్రాలు తెలంగాణ అన్నారు, రెండేళ్లు కరోనా మమ్మారి పీడించిన రైతు బంధు రైతు బీమా వంటి పథకాలను నిలుపుదల చేయకుండా అమలు చేసిన ప్రభుత్వం మన తెలంగాణ ఒకటేనని వెల్లడించారు కరోనాకాలంలో కనపడని కొందరు నాయకులు ఎన్నికలు వచ్చేసరికి అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు.

# మానవత్వం చాటుకున్న ఆర్కే సీడ్స్ యాజమాన్యం

### వింత వ్యాధితో బాధపడుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

### దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరిన కుటుంబ సభ్యులు

**చర్ల,అక్టోబర్ 31:( మనం న్యూస్):** ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన ఆకుల పూజిత గత కొంతకాలంగా చాలా అరుదైన వ్యాధితో బాధపడుతుంది. అట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆర్కే సీడ్స్ యజమాని దేవ భక్తుని రామకృష్ణ (అర్ కే ) పూజిత వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన ఆకుల శ్రీను కమలమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె పూజిత, చిన్న కుమార్తె సుమతి కి వివాహం జరిగింది. ఆకుల శీను ది చాలా నిరుపేద కుటుంబం. తండ్రి శ్రీనుకు పక్షవాతంతో మంచాన పడడంతో . కుటుంబ భారమంతా తల్లి కమలమ్మ చూసుకుంటుంది. పెద్ద కుమార్తె పూజిత రెండేళ్లుగా వింత వ్యాధితో బాధపడుతుంది. పూజిత డిగ్రీ వరకు చదువుకుంది. కానీ అనుకోని వ్యాధి బారిన పడటం వల్ల చదువుని అక్కడితో ఆపేసి ఇంటి వద్దనే ఉంటుంది. పలుసార్లు డాక్టర్స్ ని సంప్రదించగా ఆ వ్యాధి పేరు టకాయస్ అరిటైటిస్ గా గుర్తించారు. అది చాలా అరుదైన వ్యాధిగా వైద్యులు చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో పూజిత కుటుంబం ఉంది. కేవలం మందులకు నెలకు 15 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని పూజిత తెలిపింది. పూజిత విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, చీమకుర్తి వీరభద్రం చలించిపోయారు. పూజిత ఇంటికి చేరుకున్న నాయకులు పూజిత ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం గా చెరో 10000 వేల రూపాయలు



(20,000) వేలు పూజిత కుటుంబానికి అందించిన విషయం విధితమే పూజిత ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసిన ఆర్కే సీడ్స్ యజమాని రామకృష్ణ తన వంతు సహాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలను పూజిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేయటం జరిగింది. పూజిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్న ఆర్కే సీడ్స్ యజమానిని పలువురు అభినందించారు. అనంతరం ఆర్కే సీడ్స్ యజమాని రామకృష్ణ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పూజిత కుటుంబాన్ని ఆదుకోవాలని పూజిత వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాలు అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి కృష్ణ, చీమకుర్తి వీరభద్రం,అల్లి విద్యాసాగర్,ఉప్పరి గూడెం సర్పంచ్ ఎలకం నరేంద్ర,బాలు,సతీష్, పెద్దిరెడ్డి, సుధాకర్, సంతోష్, భద్రయ్య, రమేష్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రకటించిన అభ్యర్థితోనే మా ప్రయాణం

### మాజీ అధ్యక్షుడు ఆరోపణ సరికాదు : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్

**మణుగూరు అక్టోబర్ 31 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఏఐసిసి అధిష్టానం ప్రకటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి అయిన పాయం వెంకటేశ్వర్లు తోనే ప్రయాణమని మా మధ్య ఎలాంటి గొడవలు లేవని అధిష్టానం ప్రకటించిన అభ్యర్థితోనే ప్రయాణం చేస్తూ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కోసం సాయ శక్తుల కష్టపడి గెలిపించుకుంటామని అంతేగాని అధిష్టానం క్రమశిక్షణ చర్యలో భాగంగా మాజీ మండల అధ్యక్షుడు గురజాల గోపి అసెంబ్లీ అభ్యర్థి అయిన పాయం వెంకటేశ్వర్లు పోతున్నారని ఎవరిని కలుపుకోకుండా సొంతంగా పనిచేస్తున్నారని ఆరోపించడం సరికాదని అయినా గురజాల గోపి ఆయన పిరియడ్ అయిపోయిందని ఇప్పుడు మండల అధ్యక్షుడు అంటే నేను పీరినకి నవీన్ అని అవసరమైతే పత్రిక పరంగా బీసీసీ అధ్యక్షులు అధిష్టానం ఇచ్చినటువంటి పేపర్ కాపీస్ ని ఈ పత్రిక సమావేశం ద్వారా మీకు అందజేస్తామని అధిష్టానం ప్రకటించిన పాయం వెంకటేశ్వర్లు తో నడుచుకుంటూ అందరం కలిసి పాయం వెంకటేశ్వర్లు ని గెలిపించుకుంటామని. ఇలాంటి వెన్నుపోటు దారుల మాటలు వల్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలు ఇలాంటి వారిని



నమ్మొద్దని మండల అధ్యక్షుడు పిరినకీ నవీన్ కోరారు. అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆ నాయకుని గెలిపించుకుంటామని ప్రజలకు గడపగడప ప్రచారం చేసి పార్టీ అధికారంలో వచ్చే విధంగా కష్టపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సమితి సింగారం పుచ్చకాయల శంకర్, తోగ్గుడెం ఉప సర్పంచ్ వెంకటరావు, , మాజీ సర్పంచ్ తాటి బిక్షం, మహిళా అధ్యక్షులు కురపాటి సౌజన్య, భోగినేని వరలక్ష్మి, మాదాడి రాజేష్, ఓబీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మహేష్, చిట్టి నాయుడు, ఇంకా నాయకులు పాల్వంచ రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం

**మణుగూరు అక్టోబర్ 31 (మనం న్యూస్) :** మణుగూరు మండలం యాదవ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో గల కార్యాలయం లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న యాదవ సంఘం ముఖ్యా నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధి మరియు జాతి ఐక్యత కోసం తీసుకోవలసిన విషయాలను రాబోయే రోజుల్లో మణుగూరు మండల ప్రతి యాదవ కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి యాదవ సంఘం కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రతి యాదవ కుటుంబ సభ్యుల సలహాలు స్వీకరించి .విస్తృతంగా చర్చించాలని నిర్ణయించారు.అదే విధంగా రాబోయే రోజుల్లో సంఘ భవన నిర్మాణం.కార్తీక మాసంలో వనభోజనం,క్యాలెండర్ ఆవిష్కరణ వేడుకల నిర్వహణ మరియు పలు అంతర్గత అంశాలపై సుదీర్ఘంగా



చర్చించాలని నిర్ణయించారు. నవంబర్ 5 వ తేది ఆదివారం నాడు ఉదయం 10:00 గంటలకు మణుగూరు మండల యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ప్రతి యాదవ కుటుంబ సభ్యుడు పాల్గొనాలని కోరారు. సమావేశానికి మణుగూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు యాదవ్, గోకుల కృష్ణ సేవసమితి అధ్యక్షులు మేకల ఆదిలింగయ్య యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగి మల్లికార్జున్ యాదవ్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి గోపి యాదవ్, పినపాక నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు మట్టపల్లి సాగర్ యాదవ్, గౌరవ సలహాదారులు గంటా గోవర్ధన్ యాదవ్ ,చంద్రకాని వినీల్ కుమార్ యాదవ్,పిల్లి రాబిన్ కుమార్ యాదవ్, ఆర్ టి సి జేఏసీ నాయకులు అర్పినేని కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులకు 'సువిధ'..ఫిర్యాదులకు 'సీ విజిల్'

**భద్రాచలం, అక్టోబర్ 31( మనం న్యూస్ ):** ఎన్నికల సభలు, సమావేశాలకు సువిధ యాప్లో దరఖాస్తు చేయాలని, సమస్యలు ఉంటే.. సీ విజిల్ యాప్లో ఫిర్యాదు చేయాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తు చేసిన వంద నిమిషాల్లోనే అనుమతులు మంజూరు. చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పార్టీల నాయకులు సమన్వయం పాటించాలని ఆయన సూచించారు. భద్రాచలం పట్టణం లో అల్లర్లు చేయడం, అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలను అడ్డుకోవడం వంటివి చేయరాదు అన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



# చంద్రబాబుకి బెయిల్ రావడంతో సంబరాలు

**దమ్మపేట, అక్టోబర్ 31( మనం న్యూస్ ):** దమ్మపేట మండల కేంద్రంలోని వైయస్సార్ బొమ్మ సెంటర్లో టిడిపి కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని గుడ్డ కాల్చి మీద వేసినంత మాత్రాన నిజం అబద్ధం అవదు అని నిజం నిప్పులాంటిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వలి పాషా, పారుపల్లి వీరభద్రం, గడ్డిపాటి సత్యం,గడ్డిపాటి బాబు, మరియు కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, పసుమర్తి పెద్దబాబు, ఎర్రగుల రాధాకృష్ణ , పర్వతనేని ప్రసాద్, రావు గంగాధర్ రావు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# చంద్రబాబుకు బెయిల్..టిడిపి నాయకులు సంబరాలు

**ములకలపల్లి, అక్టోబర్ 31( మనం న్యూస్):** చంద్రబాబుకు వచ్చింది మధ్యంతర బెయిల్ అయినప్పటికీ టీడీపీ శ్రేణులు భారీగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. తమకు పార్టీకి లభించిన భారీ ఊరటగా చెప్పుకుంటున్నారు. ములకలపల్లి మండల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి గ్రామంలో భారీ ఎత్తున బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్న టిడిపి నాయకులు ఈ సంబరాలు అంబరాన్నంటాయి. జై బాబు జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.



# చంద్రబాబు నాయుడు బెయిల్ పై విడుదలైన సందర్భంగా టిడిపి నాయకులు సంబరాలు

**భద్రాచలం ,అక్టోబర్ 31( మనం న్యూస్ ):** నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రావడం,ఆయన విడుదలైన సందర్భంగా భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర భారీగా బాణాసంచాల పేల్చి ,స్వీట్లు పంచుకొని ఆనందంతో కేరింతలు కొట్టడం జరిగింది. అదేవిధంగా చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భంగా అభినందన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలుపుటంకోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెల్ల వెంకటరావు వాళ్ళ మిత్రబృందం అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు బుడగం శ్రీనివాసరావు వారి మిత్రబృందం ఇరుపాటి వాళ్లు కూడా వచ్చి మా ఆనందంలో పాలుపంచుకున్నందుకు వారికి భద్రాచలం తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, ఖమ్మంపాటి సురేష్ కుమార్,కుంచాల రాజారాం ,అభినేని శ్రీను, తాళ్లూరు చిట్టిబాబు ,పర్మి సోమశేఖర్, తూము శీను, చిట్టిబాబు, బోడిపూడి కృష్ణమూర్తి ,కొడాలి చంటి,పోటు వెంకటేశ్వరరావు మహిళా నాయకులు కొమరం ఫణిరమ్మ, తాళ్లూరి అనసూయ, భాగ్యలక్ష్మి, చుక్కమ్మ, సీతమ్మ, గౌతమి తదితరులు పాల్గొనడం జరిగింది.



# మహబూబాబాద్

## ఇందిరాగాంధీ వర్థంతి వేడుకలు

**గూడూరు, అక్టోబర్ 31(మనం న్యూస్)ః** గూడూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి,



పూలతో నివాళులు అర్పించారు. ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, బుర్ర జోగులు, ఎలమందల శ్రీను, రాసమల్ల రాములు, రసూల్, సూర గంగయ్య, భూక్య సుందర్, సుక్య నాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబ్రం, గూడూరు వార్డు సభ్యులు గోపాగాని యాదగిరి, భద్రాసింగ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కిషన్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సపట్ల రాము, నాంచారి వినయ్, బాణోత్ హరి నాయక్, వల్లేపు నాగరాజు మరియు మండల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ్య సమైక్యత ప్రతిజ్ఞ..

**తొర్రూరు, అక్టోబర్ 31 (మనం న్యూస్):** వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ




సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ భారత దేశపు ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జావేరి భాయ్, లడ్ భాయ్ దంపతులకు 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నాడియార్ లో జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర యోధుడుగానే కాకుండా స్వతంత్రానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావటానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారు. యువత మరియు విద్యార్థిని విద్యార్థులు దేశ ఐక్యమత్యం, సమగ్రత , భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితభావంతో ఉండి సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దార్శనీకత చర్యల వల్ల లభ్యమైన, మన దేశ ఏకీకరణ స్ఫూర్తిని అందిపుచ్చుకొని నడవాలని అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని , విద్యార్థులకు జాతీయ సమైక్యత పట్ల అవగాహన కల్పించడం జరిగింది, క్విజ్ కాంపిటీషన్ ,పోస్టర్ మేకింగ్ ,స్పీచ్ కాంపిటీషన్ ,నిర్వహించి విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించుటకు ఆవాగాహన చర్యలను వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకుల రమేష్ కుమారస్వామి, సువర్ణ ,అన్నపూర్ణ, నర్సయ్య ,ఉప్పలయ్య చారి, శివ మల్లయ్య అనిత ,రాజేష్,అలీ మరియు యన్ యస్ యస్ యూనిట్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## టీక్యా తండా నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన యశస్విని రెడి

### ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపు

**పెద్దవంగర, అక్టోబర్ 31(మనం న్యూస్)ః** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుమాండ్ల యశస్విని రెడ్డి అన్నారు, మంగళవారం పెద్దవంగర మండలంలోని మోత్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని టీక్యా తండాకు



చెందిన యువతీ యువకులు పెద్ద ఎత్తున 25 కుటుంబాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు, ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నేను సేవ చేయడానికే వచ్చానే తప్ప మరొకటి లేదని, ఒక్క సారి అవకాశం కల్పించాలని కోరారు, ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీలో చేరే విధానాన్ని చూస్తే గెలుపు ఖాయమైందని సంతోషాన్ని వ్యక్తం చేశారు, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పట్టణ యువత అధ్యక్షులు అనపురం వినోద్, నాయకులు వేణు, పాండు, సత్తిరెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యువతే కీలకం.. సింహభాగం యువకులే

### యువత లేని సామ్రాజ్యం ఏర్పాటు కష్టం
### యువత మేలుకో.. నీకై నువ్వు ప్రశ్నించుకో
### యువ తెలంగాణ సామ్రాజ్యాన్ని నిర్మిద్దాం
### నవతెలంగాణ నిర్మాతలుగా మిగులుదాం



**పెద్దవంగర, అక్టోబర్ 31(మనం న్యూస్)ః** ప్రపంచంలో సమ సమాజ నిర్మాతలు యువకులే కాబట్టి నవ తెలంగాణ సమాజాన్ని నిర్మించడం కోసం ముఖ్య భూమిక పోషించేది యువతే. ఒక సామ్రాజ్యాన్ని ఏర్పరచడంలోనూ కూల్చడంలోనూ యువత పాత్ర ఎంతో కీలకం. పార్టీలకు బానిసవుతున్న యువత,ఇప్పుడున్న సమాజంలో యువకులదే కీలకపాత్ర అయినా యువకులను మాత్రం రాజకీయ పార్టీలు పావులుగా వాడుకొని వదిలేసే నీతివాలిన రాజకీయాలకు నిదర్శనం అని భావించవచ్చు. ఎందుకంటే ఒక నాయకుడు వస్తుందంటే యువకులకు బీరు, బిర్యానీతో పాటు వివిధ రకాల థాయిలాలను ఇచ్చి వాడుకుంటున్నారే తప్పా, ఆ యువకునికి మేమేం చేశాము, ఎందుకు చేయలేకపోయాము అనే ఆలోచన ఆ నాయకునికి ఉండదని యువత గ్రహించాలి, ఎన్నికలు అనగానే యువకులను తమ వైపు మళ్ళించుకోవడం కోసం ఉద్యోగాలు కల్పిస్తాము, లోన్లు ఇస్తాము, మరెన్నో చేస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఆ చెప్పిన మాటలు నీటి మూటలు గానే మిగిలిపోతాయనే విషయాన్ని యువత గుర్తుంచుకోవాలి. రాజకీయ నాయకులు యువతను బానిసలుగా వాడుకుని అధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాత యువతను గాలికి వదిలేయడం, మరలా ఎన్నికలు వచ్చినప్పుడు నీకు అధి ఇస్తాను,ఇది ఇస్తానని మాయమాటలు చెప్పి పచ్చ నోటు చేతులో పెట్టి, మందు సీసా ఇచ్చి బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి మభ్యపెడుతున్నారే తప్ప ఇప్పటివరకు ఏ నాయకుడు యువత గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. కాబట్టి యువకులారా ఒక్కసారి ఆలోచించండి మీ అమూల్యమైన ఓటును ఒక మంచి వ్యక్తికి నిర్ధారించుకొని ముందు చూపు ఉన్నటువంటి నాయకుడిని ఎంచుకొని ఆ ఒక్క ఓటు అనే ఆయుధంతో దగాకోరు ప్రభుత్వాలను కూల్చివేయడానికి సన్నద్ధం కావాలి. యువకులారా బానిసలవుతారా? లేక మీకు మీరే బాసులవుతారా? ఇప్పుడున్న రాజకీయాలు వాడు పోతే వీడు, వీడు పోతే వాడు, నేను పోతే నా కుటుంబ సభ్యులు అన్నట్టుగా రాజకీయాలు నడుస్తున్నాయే తప్ప, సమాజంలో మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా యువతకు ఎలాంటి అవకాశాలు దక్కకపోవడం సిగ్గుచేటుగా భావించాలి, మీకు రాజకీయం చేయడం రాదా?, మీరు చదువుకున్నవారే కదా, ఏమీ చదువుకోని నాయకులు అధికారంతో అందలం ఎక్కుతుంటే పెద్ద పెద్ద చదువులు చదివి ఎంతో తెలివితేటలు ఉన్న యువతి యువకులు మాత్రం ఆ నాయకులకు జెండాలు మోయడంలోనూ, జై కొట్టడంలోనూ ఉన్న శ్రద్ధ, మేము ఎదగాలి, ఉద్యోగం సంపాదించాలి అనే ఆలోచన లేదు, ఈ ఆలోచన యువతకు వచ్చినప్పుడు మాత్రమే ఈ సమాజంలో మీకంటూ ఒక గుర్తింపు ఉంటుందే తప్ప, ఇలాంటి స్వార్థ రాజకీయాలు ఉన్నంతకాలం పావులు గానే రాజకీయాలలో వాడుకుంటారు. యువకులు ఒక్కసారి ఆలోచించండి, మీకు మీరే నిర్మాతలు కండి, మీకు మీరే ప్రశ్నించు కోండి, సమాజంలో రాజకీయాలు ఎటువైపు దారితీస్తున్నాయో తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది, లేండి నిద్ర లేవండి, మేల్కొనండి,నేను ఎవరికి వేస్తున్నాను ఓటు అని ఆలోచించుకొని, దశాబ్దాల కాలం నుండి ఇప్పటివరకు ఒకే నాయకునికి అవకాశం కల్పిస్తున్నారు తప్ప యువత అవకాశం కోసం ఎదురు చూడకపోవడం సిగ్గుచేటు, పాత తరం నాయకులకు సేవ చేస్తూ బానిసలుగా మిగులుతారా? లేక మీరే భాసులవుతారా నిర్ధారించుకోండి.

## టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తా....

### కాంగ్రెస్ నాయకులు మాలోత్ వెంకట్ లాల్



**గార్ల అక్టోబర్ 31(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే తాను ప్రజాభిష్టం మేరకు స్వాతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగుతానని గార్ల మండల మాజీ ఎంపిపి ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్ అన్నారు. ప్రతిసారీ ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు టేకులపల్లి మండలాల అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వడం కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో గెలిపిస్తుంటే గెలిచిన నాయకులు అభివృద్ధి అనే నెపంతో డబ్బు సంపాదనే ధ్యేయంతో అధికార పార్టీలోకి మారుతూ ఇటు కార్యకర్తలను అటు ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు.అంతేగాక గెలిచిన నాయకులు తమ మండలాలనే పట్టించుకుంటున్నారే తప్పా గార్ల బయ్యారం మండలాలను పూర్తిగా విస్మరించడం జరుగుతుంది. దీని వలన నాయకులు సవతి తల్లి ప్రేమను చూపెడుతు బయ్యారం మండలంలో ఉక్కు పరిశ్రమ తలారాం ప్రాజెక్ట్ లు నేటికి మూలనపడ్డాయి సీతారామ ప్రాజెక్టు కాలువ విషయంలో నాయకులు పూర్తిగా విఫలం కావడంతో బయ్యారంకు రావలసిని నీళ్ళు ఏట రెండు పంటలు పండే పాలేరు రిజర్వాయర్ కు మళ్ళించడం జరిగింది.ఇక గార్ల మండలంలో 15 సంవత్సరాలాగా శిధిలావస్థలో ఉన్న కట్టుకాలవను ఇంత వరకు పట్టించుకోలేదని పాకాల హైలెవల్ బ్రిడ్జి ఏదో ఓట్ల కోసం శంఖుస్థాపన చేశారన్నారు. దీనితో గార్ల బయ్యారం మండలాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని విచారం వ్యక్తం చేశారు.అదే స్థానికులకు అవకాశం ఇస్తే ఈనాడు గార్ల బయ్యారం మండలాలు ఇంత దుర్భర పరిస్థితి ఉండేది కాదని పార్టీ అభివృద్ధి కోసం అనునిత్యం ప్రజలతో కార్యకర్తలతో మమేకమై కష్టకాలంలో పార్టీని కాపాడిన నాయకులను కాదని తమ స్వార్థం కోసం పార్టీలు మారుతూ గోడమీద పిల్లిలా ఊసరవెల్లిలా ఉన్నటువంటి నాయకులకు అధిష్టానం టికెట్టు ఇస్తే అది పార్టీని నమ్ముకొన్న మాలాంటి పాత నాయకులకు అవమాన కరమని ఈసారైన అధిష్టానం స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి కాంగ్రెస్ పార్టీ టికెట్టు తనకు కేటాయించాలని లేని యెడల స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్దమని వెంకట్ లాల్ హెచ్చరించారు.

## కెసిఆర్ పథకాలే మనకు శ్రీరామరక్ష

**ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి**
**గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఐలయ్య**

**పెద్దవంగర, అక్టోబర్ 31(మనం న్యూస్)ః** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అందరికీ శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు.



మంగళవారం మండలంలోని అవుతా పురం గ్రామంలో స్థానిక సర్పంచ్ సరిదండి మంజులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి దయాకరావును గెలిపించాలని, కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రజలందరూ బాగుపడతారని అన్నారు, పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తేనే మెజారిటీ సాధ్య మవు తుందని సూచించారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, పాకనాటి సోమారెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, జాటోత్ కమలాకర్, భానోత్ వెంకన్న శ్రీరాం సంజయ్, శ్రీరామ్ సుధీర్, సుధాకర్, రాజు, సునీల్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలి

## సమర్ధవంతంగా నిర్వహించాలి...కలెక్టర్



**మహబూబాబాద్, అక్టోబర్, 31(మనం ప్రతినిధి):** పోలింగ్ విధులను పూర్తి అవగాహన పొంది సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం ఎన్నికలలో పోలింగ్ విధులపై జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో ఎన్నికల ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నోడల్ అధికారులతో ప్రోసైడింగ్, సహాయ ప్రోసైడింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ ఎన్నికల పోలింగ్ శిక్షణా తరగతులు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.జిల్లాలో రెండు సంపూర్ణ నియోజకవర్గాలు ఉండగా మూడు పాక్షిక నియోజకవర్గాలు ఉన్నాయని రెండు సంపూర్ణ నియోజకవర్గాలలో 539 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా పాక్షిక నియోజకవర్గాలతో కలిపి మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల విధులలో పోలింగ్ అధికారులకు సరఫరా చేసే సామాగ్రిని ఎన్నికల నిబంధనల మేరకు తప్పనిసరిగా వినియోగించాలన్నారు.గత ఎన్నికల లతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికలలో మార్పులు చోటు చేసుకున్నందున గమనించాలని వాటిపై పూర్తి అవగాహన పొందాలన్నారు. పోలింగ్ అధికారులకు అందజేసిన ప్రచురణలను పూర్తిగా చదివి అవగాహన పొందాలని పొందిన అనుభవంతో పోలింగ్ ను బాధ్యతతో చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని పూర్తిగా చదివి అర్థం చేసుకొని తప్పులు లేకుండా పూర్తి చేసి ఇవ్వాలన్నారు.పోలింగ్ విధులలో నియోజకవర్గ వారీగా రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.గతంలో పోస్టల్ బ్యాలెట్ ల ఓట్లలో పొరపాట్లు దొర్లి సమర్పించిన పత్రాలలో 20% మాత్రమే లెక్కింపుకు తీసుకోవడం జరిగిందని ఇకపై అలా జరగరాదని 100% పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు జరగాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లను శిక్షణా కార్యక్రమం లోనే ఇవ్వడం జరుగుతుందని అదే రోజు పూర్తి చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు తదనంతరం మరుసటి రోజు స్వీకరించడం జరగదని రిటర్నింగ్ అధికారి కి పంపిస్తే కూడా అనుమతించబోమన్నారు.శిక్షణ ఈవీఎంలు తెప్పించి అర్థమయ్యేంతవరకు వివరించి చెప్పడం జరుగుతుందని అలాగే శిక్షణ నోడల్ నిర్వహణ అధికారులు పోలింగ్ అధికారులతో స్వయంగా చేపించి వారిలో నెలకొన్న అపోహలను తొలగింప చేస్తామన్నారు. అనుమానాలు ఉంటే తెలపాలని నివృత్తి చేసుకోవాలన్నారు పొరపాట్లు మాత్రం చేయరాదని సమర్ధవంతంగా పనిచేస్తామని నమ్మకం అధికారులకు కలగజేయాలన్నారు.సమన్వయంతో సంయుక్తంగా ఎన్నికల విధులను ప్రతిష్టంగా నిర్వహిద్దామని ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేద్దాం అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ సిపిఓ సుబ్బారావు విద్యాశాఖ అధికారి రామారావు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారులు సూర్యనారాయణ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు( తాసిల్దార్లు), సెక్టోరియల్ అధికారులు (ఎంపీడీవోలు) రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా తెప్పోత్సవం.....

## .తెప్పోత్సవాన్ని వీక్షించిన వందలాది భక్త జనం



**గార్ల, అక్టోబర్ 31(మనం న్యూస్):** గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ప్రతిఏట జరిగే శ్రీ వేట వేంకటేశ్వరస్వామి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహోత్తర ఘట్టమైన తెప్పోత్సవం మంగళవారం వందలాది భక్త జనం వీక్షిస్తుండగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వేంకటేశ్వరస్వామి స్వామి విగ్రహాలను అత్యంత సుందరంగ అలంకరించిన పత్యేక పడవలో కూర్చుండబెట్టి వందలాది భక్త జనం భక్తి పార్వశంతో గోవింద గోవింద నామస్మరణ నడుమ తెప్పోత్సవం కోట వంశస్తులు అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తెప్పోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్త జనానికి గార్ల మండల ఆర్యవైశ్య సంఘం పెద్దలు పుల్లఖండం రమేష్ బాబు ఆద్వర్యంలో లడ్డు పులిహోర ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా తెప్పోత్సవంలో ఎలాంటి అవాంతర ఘటనలు చోటుచేసుకోకుండ గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఆద్వర్యంలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఖమ్మం నుంచి వచ్చిన విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో



ఆలయ కార్యనిర్వహణ అధికారిగా నందనం కవిత ,ఆలయ కమిటీ చైర్మన్ అమర్చంద్ ,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బూడిద రాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ ,ఎంపీపీ శివాజీ చౌహన్,జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ,రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి భూక్య కస్నానాయక్ ,పుల్ల ఖండం రమేష్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కనక శేఖరం, మల్లీ బాబు , టీటీడీ ధర్మ ప్రచార కమిటీ సభ్యులు రాములు నాయక్, జితేందర్ అగర్వాల్,కోట వంశస్తులు కోట వీరభద్రం, కోట శ్రీనివాస్, కోట సంపత్ పుర ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను వినియోగించుకోవాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 31(మనం ప్రతినిధి):** ఓటు హక్కును స్వయంగా పరిశీలించుకునేందుకు ఓటర్లందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఫాతిమా స్కూల్లో ఎన్నికల పోలింగ్ తరగతుల శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విచ్చేసిన సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కు ఉన్నది లేనిది ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అందులో పరిశీలించుకోవచ్చునని లేనియెడల తక్షణం సంబంధిత బి ఎల్ ఓ కు దరఖాస్తు అందజేయాలన్నారు.ఓటు హక్కు నిర్ధారణ అత్యంత అవసరమని అపోహలకు తావు ఉండదన్నారు భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ఓటర్ల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందని దీనిపై విస్తృత ప్రచారం అవసరమన్నారు.ఓటర్లు కూడా ఓటు హక్కు బాధ్యతగా గుర్తించి తమ పరిసరాల్లోని నిరక్షరాస్యుల వారికి కూడా ఓటు హక్కు నిర్ధారణ చేసి బాసటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే బిజెపి లక్ష్యం



**తొర్రూర్, అక్టోబర్ 31 (మనం న్యూస్):** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో 7,8,9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన తరువాత రాష్ట్రం లో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.కేసిఆర్ సర్కారు బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకున్నదని,వారి అభ్యున్నతికి ఏమాత్రం పనిచేయలేదని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు.తొర్రూరులో వంద పడుకల ఆసుపత్రి హామీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం వంటి హామీలు నీటి మూటలు అయ్యాయని తెలిపారు.పాలకుర్తి ప్రజలు విచక్షణ కలిగిన ప్రజలని, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, మంగళపల్లి యాకయ్య,బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి, విజయ్ కుమార్,కాగు నవీన్,గంధం రాజు,చలపతి,నూకల నవీన్, జగదీష్, సంతోష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యవతి రాథోడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**కురవి, అక్టోబర్ 31 (మనం న్యూస్)း** రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత తో కలిసి బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కురవి ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సి సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎస్టి సెల్ కురవి మండల అధ్యక్షుడు బానోత్ రామునాయక్, బి ఆర్ ఎస్ కురవి మండల నాయకులు ఇరుగు వెంకన్న,జర్నలిస్ట్ నద్దనూరి మహేష్,బి ఆర్ ఎస్ యూత్ కురవి మండల నాయకులు బానోత్ గణేష్ పాల్గొన్నారు.

# ఆక్సిజన్ అందక చేపలు మృతి

## జిల్లా మత్స్యశాఖాధికారిణీ నాగమణి



**కేసముద్రం, అక్టోబర్ 31 (మనం న్యూస్)း** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ ఊర చెరువు లో ఉన్న చేపలు వాటర్ కాలుష్యం వలన ఆక్సిజన్ అందక చెరువులో చేపలు మరణించాయని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి తెలిపారు. ఊర చెరువులో కేసముద్రం స్టేషన్ నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ కలుషితం వలన ఒంద్రు పోయి చాపలకు ఆక్సిజన్ అందక మరణించాయి అని ఆమె తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న మచ్చ పారిశ్రామిక సొసైటీ ఉప్పరపల్లి సభ్యులకు చెరువులో ఉన్న నీరుని కొంత బయటికి పంపించి చెరువు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న వండు మట్టిని వేరు చేయాలని ఆమె సూచించారు అంతేకాకుండా కేసముద్రం స్టేషన్ నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ ను కొన్ని రోజులు వరకు మళ్లింపు చేయాలని గ్రామపంచాయతీలో దరఖాస్తు చేయాలని సూచించారు. చెరువులో చనిపోయిన చాపలన్నింటిని వెంటనే బయట తీసి భూమిలో పాతిపెట్టాలని ఆమె సూచించారు. చనిపోయిన చాపల విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని అంచనా వేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ భద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ పారిశ్రామిక సొసైటీ కార్యదర్శి జెనిగల అనిల్ కుమార్ డైరెక్టర్ బోనగిరి వీరయ్య, చాగంటి రాములు,అంకిరెడ్డి యాకయ్య,ఉప్పలయ్య,విజేందర్,వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ‘రన్ ఫర్ యూనిటీ‘ కార్యక్రమంలో ఎస్ఐ



**పెద్దవంగర, అక్టోబర్ 31(మనం న్యూస్)း** ‘రాష్ట్రీయ ఏక్తా దివస్‘ సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ పిల్లల రాజు ఆధ్వర్యంలో ‘రన్ ఫర్ యూనిటీ‘ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పత్రికా విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.